



# విజయభాను

45 వ వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 13-10-2021 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 45 సంచిక : 28 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## ముగిసిన సీఎం జగన్ రెండు రోజుల తిరుమల పర్యటన

### బూందీ పోటును ప్రారంభించిన సీఎం జగన్




తిరుపతి: రెండు రోజుల తిరుమల పర్యటన ముగించుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాల పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న సీఎం జగన్‌కు మహా ద్వారం వద్ద టీటీడీ చైర్మన్, ఈఓలు స్వాగతం పలికారు. సీఎం జగన్ శ్రీవారి ధ్వజ స్తంభాన్ని నమస్కరిస్తూ ఆలయంలోకి ప్రవేశించి శ్రీవారిని తరువాయి 2లో..



## విశాఖ అభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం

### రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి






మధురవాడ : ప్రంపంచ స్థాయి నగరంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శక్తివంచనలేకుండా కృషి చేస్తున్నారని పర్యాటక పరంగా, పారిశ్రామిక పరంగా అభివృద్ధి చెందిన విశాఖనగరంలో ప్రపంచ స్థాయి మౌళిక వసతులు అభివృద్ధికి శ్రీకారం చుట్టారని రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎండాడలోని దిశ పోలీస్ స్టేషన్ సమీపంలో రూ 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన కన్వెన్సన్ సెంటర్ కు విజయసాయి రెడ్డి మంత్రి అవంతి శ్రీనివాస్, నగర్ మేయర్ హరి వెంకట కుమారిలతో కలిసి శంకుస్థాపన చేసారు. సెంటర్ నిర్మాణానికి 2కోట్ల రూపాయలు తన ఎంపి ల్యాడ్ నిధులు నుండి కేటాయించారు. శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో విజయసాయి రెడ్డి మాట్లాడుతూ జివిఎంసి పరిధిలోని మెత్తం 8 జోన్లలోనూ కన్వెన్సన్ సెంటర్లు నిర్మించనున్నారని ఇప్పటికే అన్ని జోన్లలోనూ స్థలాలు గుర్తించడం జరిగిందని అన్నారు. సుమారు 1000 మంది కెపాసిటీతో, 100 వాహనాలు పార్కు చేసుకునే విధంగా కన్వెన్సన్ సెంటర్ నిర్మిస్తున్నట్లు జివిఎంసి కమీషనర్ సృజన పేర్కొన్నారు. అనంతరం మధురవాడ ఏఎస్ఆర్ నగర్, 6 వ వార్డులో జివిఎంసికి చెందిన ఓపెన్ ప్రదేశాలను సుమారు 2.5 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసిన మినీ పార్క్ ను రాజ్యసభ సభ్యలు విజయసాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అయన మాట్లాడుతూ నగరంలో మెత్తం 800 అరక్షిత ప్రదేశాలు అధికారులు గుర్తించారని వీటిని దశల వారీగా అభివృద్ధి చేసేందుకు జివిఎంసి ప్రణాళికలు రూపొందించిందని అన్నారు. మెదటి విడలతో 304 అరక్షిత ప్రదేశాలకు మినీ పార్కులుగా అభివృద్ధి చేయడం, మెక్కలు నాటడం, వంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. జివిఎంసి పరిధిలో మెత్తం 216 వాటర్ బాడీలు ఉన్నాయని వీటి చుట్టూ గట్లు నిర్మించి, మెక్కలు నాటి ఆహ్లాదరక ప్రాంతాలుగా తీర్చిదిద్దనున్నారని అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా విశాఖనగరాన్ని అత్యంత తరువాయి 2లో..

## బొగ్గు కొరత, విద్యుత్ సమస్యపై ప్రధాని మోదీ సమీక్ష



న్యూఢిల్లీ: దేశంలో బొగ్గు కొరత, విద్యుత్ సమస్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా దేశంలో బొగ్గు నిల్వలు విద్యుత్ పరిస్థితిపై అధికారు లు పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ఇచ్చారు. బొగ్గు ఉత్పత్తిని పెంచామని అధికారులు వివరించగా, భయపడా ల్సిన పరిస్థితి లేదని విద్యుత్ శాఖ మంత్రి హామీ ఇచ్చారు.భారీ వర్షాలు, తరువాయి 2లో..

## ఏపీ ఎడ్ సెట్ ఫలితాలు విడుదల

విశాఖపట్నం: ఏపీ ఎడ్‌సెట్ ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయ విశాఖపట్నంలో ఏపీ ఎడ్ సెట్ ఫలితాలను కన్వీనర్ విశ్వేశ్వర్ రావు విడుదల చేశారు. ఈ ఏడాది ఎడ్ సెట్‌కు 15,638 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 13,619 మంది పరీక్షకు హాజరయ్యారు.

ఎడ్‌సెట్ ఫలితాల్లో 13,428 మంది అంటే.. 98.60 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించినట్టుట్లు కన్వీనర్ విశ్వేశ్వర్‌రావు వెల్లడించారు. గతేడాది డాటా ప్రకారం 42 వేల సీట్లు అందుబాటులో ఉన్నాయి. కౌన్సెలింగ్ తేదీలను త్వరలోనే ప్రకటించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి పేర్కొంది.

## దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం జగన్



విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బెజవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. పూర్ణకుంభంతో అర్చకులు.. సీఎంకు స్వాగతం పలికారు. శరన్నవ రాత్రి మహెూత్సవాల్లో మూలానక్షత్రం సందర్భంగా మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మకు రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను, పసుపు, కుంకుమలను సీఎం సమర్పించారు. పట్టు వస్త్రాల సమర్పణ అనంతరం అంతరాలయంలో సీఎం ప్రత్యేక పూజలు చేశారు.

ముఖ్య మంత్రికి వేద పండితులు ఆశీర్వచనాలు తరువాయి 2లో..



## హైకోర్టులో రిట్ అప్పీల్ దాఖలు చేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి: పేదల ఇళ్ల పథకంపై సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో ఏపీ ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. రిట్ అప్పీల్ విచారణపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నిర్ణయం కోసం న్యాయమూర్తులు పంపారు. ఈనెల 20న ఈ పిటిషన్‌పై విచారణ జరిగే అవకాశం ఉంది.




## ఇది ఏపీ పోలీసులు, ప్రజలు గర్వించదగిన రోజు



అమరావతి: కౌంటర్ టెర్రరిస్ట్ ఆర్గనైజేషన్ 7వ జాతీయ స్థాయి ఈవెంట్‌లో ఏపీ అక్టోపస్ బలగాలు మొదటి స్థానం సాధించాయి. ఏపీ పోలీసులకు, ప్రజలకు ఇది గర్వించదగ్గ రోజు అని డీజీపీ గౌతమ్ సవాంగ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'మన గ్రేహౌండ్స్ బలగాలు మంచి ప్రదర్శన చేస్తున్నాయి. అంతర్జాతీయస్థాయిలో కూడా ప్రతిభ కనిబరిచేందుకు సిద్ధంగా ఉన్నాయి.

ముఖ్యమంత్రి కూడా అక్టోపస్ బలగాలను రీ లొకేట్ చేయాలని సూచించారు. ఇకపై జిల్లా కేంద్రాల్లో సైతం అక్టోపస్ బలగాలు సేవలు అందిచనున్నాయి. గ్రేహౌండ్స్, అక్టోపస్ బలగాలను ఇచ్చేందుకు కేంద్రం సహకరిస్తుంది. నైట్ ఫైరింగ్ విషయంలో ఏపీ అక్టోపస్ అత్యుత్తమ శిక్షణ ఇస్తోంది. రాష్ట్రంలో వివిధ ర్యాంకుల్లో మొత్తం 500 మంది అక్టోపస్ ఆఫీసర్లు ఉన్నారు. నైట్ ఫైరింగ్ విషయంలో ఏపీ అక్టోపస్ అత్యుత్తమ శిక్షణ ఇస్తోంది' అని డీజీపీ గౌతమ్ సవాంగ్ పేర్కొన్నారు.

**తప్పుడు ఆరోపణలు చేయొద్దు: డీజీపీ**

ముంద్రా పోర్టులో పట్టుబడిన హెరాయిన్‌తో ఏపీకి సంబంధం లేదు. ఈ విషయం చాలాసార్లు స్పష్టంగా చెప్పినా నిరాధార ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ తరువాయి 2లో..

# లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

## - తూర్పు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే వెలగపూడి



మద్దిలపాలెం : లైన్స్ క్లబ్ నిరంతరం చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని విశాఖ తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అన్నారు. బీచ్ రోడ్ లో గల శాంతి ఆశ్రమంలోని ఓంకార్ డెఫ్ అండ్ డం స్కూల్, శ్రీ శాంతి గురుకుల ప్రాథమికోన్నత పాఠశాల లకు లైన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ ఆధ్వర్యంలో సీలింగ్ ఫ్యాన్ లు, ట్యూబ్ లైట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వెలగపూడి మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా లైన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. క్లబ్ అధ్యక్షులు ఎస్. సతీష్ మాట్లాడుతూ లైన్స్ నార్త్ ఈస్ట్ క్లబ్ ద్వారా చేస్తున్న సేవ కార్యక్రమాల్లో భాగంగా శ్రీ శాంతి ఆశ్రమం లోని విద్యార్థుల సౌకర్యార్థం 30 సీలింగ్ ఫ్యాన్ లు 30 ట్యూబ్ లైట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన రెడ్డి, క్లబ్ కార్యదర్శి పి ఎస్ రాజు, ప్రోగ్రాం చైర్మన్ సోమరాజు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం కోరుతూ...ఎంపీ విజయసాయిరెడ్డికి వినతి



గాజువాక : విశాఖ జిల్లా అగనంపూడిలో మైనర్ బాలిక మృతి ఘటనలో పలు అనుమానాలు, కీలక ఆధారాలు లభ్యమైన దృశ్యా ఈ కేసు పునః విచారణ జరిపించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఈగలపాటి యువ శ్రీ ఆధ్వర్యంలో మైనర్ బాలిక తల్లిదండ్రులు రజక సంఘం నాయకులు పార్థసారథి, సుబ్బరాజు ఎంపీలు విజయ సాయిరెడ్డికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.

సంఘటన గురుంచి వివరంగా అడిగి తెలుసుకున్న విజయసాయిరెడ్డి సీపీ తో మాట్లాడడం జరిగినట్లు రేపు మధ్యాహ్నం 12 గంటలకు సంఘటన స్థలానికి విజయసాయిరెడ్డి వస్తారని యువశ్రీ తెలిపారు. ఈ కేస్ విషయం లో తల్లిదండ్రులకు పూర్తి న్యాయం జరిగేలా చూస్తానని ఎంపీ హామీ ఇచ్చి నట్లు తెలియజేసారు.

# యూపీలో అమరులైన రైతులకు సీపీఎం నివాళులు



మధురవాడ : బిజెపి తీసుకొచ్చిన 3 నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఉత్తర్ ప్రదేశ్ లఖింపుర్ ఖేర్ లో శాంతియుతంగా రైతులు చేస్తున్న ఉద్యమాన్ని విచ్చిన్నం చేయడానికి కేంద్ర ప్రభుత్వం హత్యలు చేయడానికి కూడా వెనుకాడలేదని సీపీఎం మధురవాడ జోన్ కార్యదర్శి డీ అప్పలరాజు ఆవేదన వ్యక్తంచేశారు. బీజేపీ హత్యాకాండ లో అమరులైన యువరైతులకు మంగళవారం కొమ్మాది గ్రామము లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సీపీఎం నేతలు మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదుల పాలనలో జెలియన్ వాలా బాగ్ ఘటనను బీజేపీ పాలకులు పునరావృతం చేశారని అన్నారు. దేసాబిమానం పేరు చెప్పి దేశ పౌరులను చంపి, హత్య రాజకీయాలు చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి, దేశాన్ని, దేశ సంపదను పరాయి దేశం పెట్టుబడి దారులకు, స్వదేశీ కార్పొరేట్లకు అమ్మివేయడానికి బరితెగించిందని అన్నారు.

దీనిని ప్రజల ందరూ అందరు ముక్తకంఠంతో అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అప్పలరాజు, సియ్యాద్రి పైడితల్లి, ఎస్ అప్పారావు, ఎస్ నర్శియమ్మ, గురుమూర్తి, చెల్లయ్యమ్మ, సాయి ఎస్ స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి అదృశ్యంపై ఫిర్యాదు



కంచరపాలెం : కాలేజీకి వెళ్తానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి ఒక యువతి అదృశ్యమైంది. కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంచరపాలెం అరుంధతి నగర్‌లో నివాసం ఉంటున్న యువతి(16) మహిళ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. ఈ నెల 9న కాలేజీకని ఇంటి నుంచి బయకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో బంధువుల, తెలిసినవారి ఇళ్లలో వాకబు చేసినప్పటికీ ఆచూకీ తెలియ రాలేదు. ఈమె తల్లిదండ్రులు చనిపోవడంతో, బాబాయి వద్దనే ఉంటోంది. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 108 కలశాల తో అమ్మవారికి కుంకుమార్చన ...



కంచరపాలెం : విశాఖ ఉత్తర నియోజకవర్గం జీవీఎంసీ 53 వ వార్డు పరిధి మర్రిపాలెం గణేష్ స్టార్ గైస్ యంగ్ ఫ్రెండ్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గ దేవి శరన్నవరాత్రి ఉత్సావాలు ఘనంగా సాగుతున్నాయి . ఈ మేరకు మంగళవారం స్థానిక మహిళలు 108 కలశాల తో అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించారు. కార్యక్రమాన్ని భూషా రవణమ్మ నేతృత్వంలో అమ్మవారి మండపం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .వేకువజాము నుండే అమ్మవారికి కుంకుమార్చనలు విశేష అర్చనలు నిర్వహించారు.కార్యక్రములో మాజీ మార్కెటింగ్ కమిటి వైస్ ఛైర్మెన్ భూషా రామలక్ష్మి చుక్క అది లక్ష్మి ,ఎన్ సత్య జయలక్ష్మి బి పావని ,సుశీల అధిక సంఖ్యలో మహిళలు భక్తులు పాల్గొన్నారు.


# అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించిన ఏయూ విద్యార్థులు

## -అగ్ని ప్రమాదాల పరికరాలతో అవగాహన కల్పించిన ఏడిఎఫఓ



కంచరపాలెం : ఏయులోని ఫైర్ ఇండస్ట్రియల్ సేఫ్టీ సర్టిఫికెట్ కోర్స్ కు సంబంధించి సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ 181వ బ్యాచ్ కు చెందిన ప్రీ రిలీజ్ కోర్స్ స్టూడెంట్స్ మంగళవారం ఉదయం మరిపాలెం అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించారు. ఏయూ వీసీ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ ప్రొఫెసర్ నిరంజన్, కోఆర్డినేటర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ సహకారంతో ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫ్యాకల్టీ ఎస్పిబి రంగాచార్యులు నేతృత్వంలో ఈ కోర్సులో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన వారు శిక్షణ పొందుతున్నారు. అగ్నిమాపక కేంద్రానికి సందర్శించిన వారిని అక్కడి అదనపు జిల్లా అగ్నిమాపక అధికారి (ఏ డి ఎఫ్ ఓ) గోపికృష్ణ, సిబ్బంది స్వాగతించి వివిధ అత్యవసర పరిస్థితులలో పారిశ్రామిక రసాయన, గ్యాస్, విద్యుత్ మంటలు, తదితర అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా చర్యలు తీసుకుంటారో విద్యార్థులకు వివరించారు. వివిధ అగ్నిమాపక టెండర్లయిన వాటర్ టెండర్, మిస్ట్ వ్యాన్, వాటర్ బౌసర్, డి సి పి టెండర్ ల గురించి చెప్పడంతో పాటు సహాయక పరికరాలు, నాజిల్‌లు, ప్రాణాలను కాపాడే రెస్క్యూ పరికరాలయిన మిస్ట్ ఎక్స్‌టింగ్యూషర్, ఎస్ సి బి ఏ, డిఫ్యూజర్ నాజిల్, ఎల్‌కార్ట్ నాజిల్, రివాల్వింగ్ బ్రాంచ్ పైప్, స్టాండర్డ్ బ్రాంచ్ పైప్, ఉల్లంఘన, విభజన ఉల్లంఘన, హైడ్రాలిక్ స్ప్రెడర్ కట్టర్లు, బోల్ట్ క్రాపర్ ఓ బి ఎంలు ఏ విధంగా పనిచేస్తున్నాయో వారు చూపించారు. వీటన్నిటి పనితీరును విద్యార్థులు ఎంతో క్రమశిక్షణ తో ఆసక్తితో గమనించారు. అగ్నిమాపక పరికరాల పనితీరును చూపించి, సాంకేతిక ప్రదర్శనలకు అవకాశం ఇచ్చిన ఏ డి ఎఫ్ ఓ గోపికృష్ణకు ఏయూ ఫ్యాకల్టీ రంగాచార్యులు, విద్యార్థులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సాయన్న ప్రజాదర్బార్ కు పెరుగుతున్న జనాదరణ



విశాఖపట్నం : ప్రజాసమస్యలు పరిష్కారమే ధ్యేయంగా ప్రారంభించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి రెండవ రోజు నగర నలుమూలల నుండి ప్రజలు పోటెత్తారు. 200 మందికి పైగా వివిధ ప్రాంతాలకు నుండి సీతమ్మధార కార్యాలయానికి చేరుకున్న ప్రజలు, తమ సమస్యలు విన్నవించుకున్నారు. ఇటీవల ఆగనంపూడి లో సంచలనం రేపిన బాలిక అనుమానాస్పద మృతికి సంబంధించి బాలిక కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు విజయసాయి రెడ్డిని కలిసి న్యాయం చేయాలని కోరారు. అభ్యర్థనపై స్పందించిన విజయసాయి రెడ్డి వారి ముందే పోలీస్ ఉన్నతాధికారులతో ఫోన్ లో మాట్లాడారు. న్యాయం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా గాజువాక రాజీవ్ నగర్ లోని నివసిస్తున్న ముస్లిం మైనారిటీలు, తమకు ఈద్ గా స్థలం కేటాయించాలని కోరారు. జైల్ రోడ్ లో ఫుడ్ పార్క్ తొలగించడంతో తాము జీవన భృతి కోల్పోయామని, తమకు షాప్ లు ఇప్పించాలని సుమారు 32 మంది ఎంపీ ని కలిసి తమ గోడు విన్నవించుకున్నారు. మరోవైపు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు కారెం శివాజీ మరికొంత మంది నాయకులు విజయసాయి రెడ్డిని కలిసి సత్కరించారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి చేస్తున్న కృషి గొప్పదని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. పలువురు తమ వ్యక్తిగత సమస్యలు, అభ్యర్ధనలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు.

మొదటి పేజీ తరువాయి

# విశాఖ అభివృద్దే సిఎం జగన్ లక్ష్యం



సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేస్తున్నారని అన్నారు. గతంలో జరిగిన జిల్లా రివ్యూ మీటింగ్ 100 గజాలలోపు గృహాలు నిర్మించుకున్న పేదలకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఇబ్బందులకు గురిచేయకూడదని నిర్ణయించడం జరిగిందని ఈ మేరకు జివిఎంసి అధికారులు తమకు తామగా ఎవ్వరికీ ఇబ్బందులకూ గురిచేయడం లేదని కేవలం వచ్చిన పిర్యాదులపైనే స్పందిస్తున్నారని అన్నారు. ప్రజల సమస్యలు నేరుగా తెలుసుకొని వాటని పరిష్కరించేందుకు సోమవారం నుండి సీతమ్మధారలోని తన కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు సాయంత్రం 3 గంటల నుండి 6 గంటల సమయం మద్యలో ప్రజలు వినతులు అందించవచ్చని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్, మేయర్ హరి వెంకట కుమారి, కలెక్టర్ మల్లికార్జున్, జీవీఎంసీ కమీషనర్ సృజన, వంశి కృష్ణ యాదవ్, లొడగల అప్పారావు, పేడాడ రమణ కుమారి, జోనల్ కమీషనర్ రాము, పిళ్ళా సుజాత సత్యనారాయణ, బొట్టా అప్పలరాజు,పోతిన హనుమంత రావు, పోతిన శ్రీనివాసరావు, మారుతీ ప్రసాద్, పోతిన ప్రసాద్, పోతిన ఎల్లాజీ, సంజీవ్ యాదవ్, పిళ్ళా రమణ, మంచు లోహిత్, వరలక్ష్మి, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గున్నారు.

## బొగ్గు కొరత, విద్యుత్ సమస్యపై ప్రధాని మోదీ సమీక్ష

అంతర్జాతీయంగా బొగ్గు ధరల పెరుగుదల వల్లే బొగ్గు కొరత ఏర్పడిందని వివరణ ఇచ్చారు. వర్షాలు తగ్గుముఖం పట్టడంతో బొగ్గు ఉత్పత్తిని పెంచామని అధికార వర్గాలు వెల్లడించాయి. బొగ్గు నిల్వల విషయాన్ని పవర్ ప్లాంట్స్ మిస్ మేనేజ్ చేశాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## ఇది ఏపీ పోలీసులు, ప్రజలు గర్వించదగిన రోజు

చేస్తున్నాయి. మేం కూడా ఆ సంస్థలతో టచ్‌లో ఉన్నాం. కొన్ని రాజకీయ పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయి. ఈ తరహా విమర్శల వల్ల రాష్ట్రానికి చెడ్డ పేరు తెస్తున్నారు.

రాష్ట్రం పరువు పోయేలా కొన్ని పార్టీలు హెరాయిన్ విషయంలో ఆరోపణలు చేయడం సరికాదు. ప్రజల్లో, యువతలో లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. కొందరు అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారు కాబట్టే నోటీసులు జారీ చేస్తున్నాం. తప్పుడు ఆరోపణలు చేయొద్దని మళ్లీ చెబుతున్నాం. ఎన్‌ఐఏ వాళ్లే కాకుండా ఇంకొన్ని దర్యాప్తు సంస్థలు వచ్చి ఉంటాయి. ఏపీకి వచ్చి విచారణ చేసుకుంటే తప్పేంటీ..? అని ప్రశ్నించారు.

# ముగిసిన సీఎం జగన్ రెండు రోజుల తిరుమల పర్యటన



దర్శించుకున్నారు. శ్రీవారికి బియ్యంతో తులాభారం మొక్కులు సమర్పించారు. సీఎం జగన్‌కు అర్చకులు వేద ఆశీర్వచనం ఇచ్చి, స్వామివారి తీర్థప్రసాదాలను అందచేశారు. శ్రీవారి దర్శనం అనంతరం సీఎం జగన్.. శ్రీవేంకటేశ్వర భక్తి చానల్‌కు సంబంధించి.. కన్నడ, హిందీ చానళ్లను ప్రారంభించారు. సీఎం జగన్ వెంట మంత్రులు కొడాలి నాని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్, నారాయణ స్వామి, అనీల్ కుమార్ యాదవ్, గౌతమ్ రెడ్డి, చెల్లుబోయిన వేణుగోపాల్, ఎమ్మెల్యేలు ఉన్నారు. చదవండి: బడితోనే అమ్మఒడి

**బూందీ పోటును ప్రారంభించిన సీఎం జగన్**

తిరుమలలో రూ.10 కోట్లతో నూతనంగా నిర్మించిన బూందీపోటు భవనాన్ని సీఎం జగన్ ప్రారంభించారు. అటు తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నమయ్య భవన్‌లో రైతు సాధికార సంస్థ, టీటీడీ మధ్య జరిగే ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం జగన్ సమక్షంలో టీటీడీ, రైతు సాధికార సంస్థ మధ్య ఎంవోయూ కుదిరింది. అనంతరం శ్రీ పద్మావతి అతిథి గృహం నుంచి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు

# దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం జగన్

అందజేశారు. అమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని దేవాదాయశాఖ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్ అందజేశారు. ఆలయ సంప్రదాయం ప్రకారం అర్చకులు సీఎంకు పరివట్టం కట్టి తలపాగా చుట్టారు. పట్టు వస్త్రాలను సీఎం తలపై పెట్టగా వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల మధ్య వైఎస్ జగన్.. దుర్గమ్మ సన్నిధికి చేరుకున్నారు. సరస్వతీ దేవి అలంకారంలో దుర్గమ్మ దర్శనమిస్తున్నారు. సీఎం జగన్ తో పాటు దుర్గమ్మను దర్శించుకున్న వారిలో టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వెల్లంపల్లి శ్రీనివాస్, కొడాలి నాని, పేర్ని నాని, కురసాల కన్నబాబు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు ఉంటె అన్ని వున్నట్లే

## ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పలకొండమ్మ



విశాఖపట్నం : అమ్మవారి ఆశీస్సులు ఉంటె అన్ని వున్నట్లేనని ఆంధ్రప్రదేశ్ నాగవంశం కార్పొరేషన్ చైర్మన్ బొడ్డు అప్పలకొండమ్మ అన్నారు. మంగళవారం మూలా నక్షత్రం సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రి పై శ్రీశ్రీ శ్రీ దుర్గ మల్లేశ్వర అమ్మవారిని కుటుంబ సమేతంగా ఆమె దర్శించుకున్నారు.అమ్మవారిని సరస్వతి అలంకరణలో దర్శనం చేసుకోవడం చాల ఆనందంగా ఉందని బొడ్డు అప్పల కొండమ్మ సంతోషం వ్యక్తం చేశారు. వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డు అప్పల నాయుడు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘకాలం రాష్ట్రాన్ని ఫలించాలని అమ్మవారిని ప్రార్దించినట్లు తెలిపారు.రాష్ట్రం సుభిక్షం గా ఉండాలని,రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు అప్పల నాయుడు తెలిపారు. కుటుంబ సమేతంగా దర్శనానికి వచ్చిన బొడ్డు దంపతులకు ఆలయ అధికారులు సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికి దర్శనానికి ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదాశీర్వచనం తో దీవించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు.



శ్రీశ్రీశ్రీ దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ఆరవ రోజు సరస్వతి దేవి అమ్మవారి అవతారం సందర్భంగా విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తర పీఠాధిపతుల నీ మర్యాదపూర్వకంగా కలిసినఆశీర్వాదం అందుకొన్న ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ కౌన్సిల్) స్టేట్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్కా పవన్ కుమార్ మరియు మాలమహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు చారేంద్ర, ఆలిండియా హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ కౌన్సిల్, నేషనల్ కమిటీ మెంబర్ చుక్క ఆదిలక్ష్మి.

# యువతి అదృశ్యం పై కేసు నమోదు



పరవాడ : పరవాడ మండలము సింహాద్రి జంక్షన్ కాపు రూస్తురాలైన బరుకు దేముడు పెద్దకుమార్తె బరుకు పావని వయస్సు 21 సంవత్సరాలు లంకెలపాలెం షాపింగ్ కి వెళ్తాను అని చెప్పి ఇటీవలే 6వతేదీ ఇంట్లో నుండి బయటికి వెళ్ళి తిరిగి రాలేదు. ఈ ఘటనపై పరవాడ స్టేషన్ లో కేసు నమోదు అయ్యంది అని పరవాడ రైటర్ వర్మ తెలియజేశారు. సిఐ ఈశ్వరావు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భీమా అందజేత

భీమునిపట్నం : జీవీఎంసీ 2వ వార్డ్ సంతపేట రెడ్డి వీధిలో చేట్ల చిన్న ఎల్లయ్య రెడ్డి మరణించారు. వైఎస్ఆర్ భీమా పథకం లొ భాగంగా వారి అంతిమ యాత్ర ఖర్చుల నిమిత్తం వారి భార్యచేట్ల ఢిల్లీశ్వరి కి తక్షణ సాయం కింద పదివేల రూపాయలు అందజేశారు. ఈకార్యక్రమంలో చిప్పాడ వెంకటేష్ జగన్నాధ ఎల్లాజీ రెడ్డి చేట్ల నర్సి రెడ్డి చేట్ల ఎర్రయ్య రెడ్డి చేట్ల అప్పలసూరమ్మ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# విండ్ బాల్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ




గాజువాక : ఈ నెల 26న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సైనింగ్ బ్లూస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 75 వ వార్డు యువకులు 22, 23, 24న వైయస్సార్ విండ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహిస్తున్నారు. దాని సందర్భంగా 72 వ వార్డు లో కార్పొరేషన్ డైరెక్టర్ న్యాయవాది, అంతర్జాతీయ క్రీడాకారిణి అండి బోయిన లక్ష్మి చేతుల మీదగా ఆమె ఇంటివద్ద పోస్టర్ ఆవిష్కరణ చేశారు. నిర్వాహకులు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ కి సుమారు 50 నుంచి 60 జట్లు పాల్గొంటున్నారని,పెద్ద కోరాడ సమతా నగర్ గ్రౌండ్ లో నిర్వహించడం జరుగుతుంది అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోఎయిర్ పోర్ట్ అడ్వైజర్ కమిటీ డైరెక్టర్ సిరట్ల శ్రీనివాస్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అండి బోయిన అప్పారావు జెర్రీ పోతుల సురేష్, గొరుసు మనోజ్ రెడ్డి, నమ్మి శ్రీనివాస్, అనిల్ రెడ్డి, భార్గవ్ ఏర్ల, బాల బొమ్మల నరేష్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# సరస్వతీదేవి అవతారం లో కన్యకాపరమేశ్వరి అమ్మవారు



విశాఖపట్నం : కురుపాం మార్కెట్ ప్రాంతంలో వున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో శరన్నవరాత్రులు అక్టోబర్7వ తేదీ నుండి జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు అమ్మవారు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయం లో తెల్లవారుజామున మూడు గంటలకు మూలవిరాట్ కు 108 రకాల ద్రవ్యములతో, పలురకాల పండ్ల రసములతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన పిదప ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి అమ్మవారిని వివిధరకాల పుష్పముల తో సుందరంగా సరస్వతీదేవి రూపంలోఆలయగర్భగుడిలో నీటికొలను ఎర్పాటు చేసి సరస్వతి దేవి రూపంలో అలంకరించి 108 స్వర్ణ పుష్పముల తో అర్చన గావించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో చండీపారాయణం, బాలాత్రిపురసుందరి జపం, దేవీభాగవతం ఆస్థాన అర్చక బృందం పఠించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపంలో భక్తులు విశేష పూజాదికాలు నిర్వహించారు. ఆలయంలో పూజాదికాలు యావత్తూ ప్రధానాచార్యులు శ్రీ ఆర్ బి బి కుమార్ శర్మ గారి నేతృత్వంలో జరిపించారు. ఆలయ ప్రాంగణంలో పదిమంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు నమోదుచేసుకున్న సుమారు 300 మంది భక్తుల పేరిట ఆలయంలో అర్చకులు పూజలు నిర్వహించినట్లు ఆలయ సంఘ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్ మరియు దోమా వెంకట బాలాజీ కుమార్ తెలిపారు. ధేవాలయ ప్రాంగణంలో సాయంత్రం హెూమం నిర్వహించారు. కోవిడ్ నిబంధనలు పాటిస్తూ విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సామాజిక దూరం పాటిస్తూ దర్శన భాగ్యం కల్గించారు. భక్తులందరికీ తీర్ధప్రసాదాలు అందజేశారు. బుధవారం అమ్మవారికి మహాలక్ష్మి అవతార రూపంలో సకల స్వర్ణాభరణములు, కరెన్సీ నోట్లతో అలంకరణ జేయనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

# విశాఖ జిల్లా యూత్ సెక్రెటరీగా పిల్లా రాజేష్



భీమునిపట్నం : విశాఖ జిల్లా యూత్ సెక్రెటరీగా జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ చెందిన పిల్లా రాజేష్ ను నియమించారు ఈ సందర్భంగా పిల్లా రాజేష్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకి నాకు రాజకీయ మార్గ దర్శ కులు కార్య కర్త స్థాయి నుంచి జిల్లా స్థాయి నాయకుడిగా గుర్తింపు ఇచ్చిన మా అన్నయ్య భీమిలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ కోరాడ రాజబాబు కి జీవీఎంసీ ఫస్ట్ డివిజన్ డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు అందరూ నన్ను గుర్తించి జిల్లాస్థాయి యూత్ సెక్రెట రీగా నియమించినందుకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు నా మీద ఉంచిన నమ్మకాన్ని మరింత కృషి చేసి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడతానని తెలియజేశారు.

# బాటజంగాలపాలెం వద్ద కారు ఢీ కొని మహిళ మృతి



నబ్బవరం:మండలంలోని బాట జంగాలపాలెం వద్ద సోమవారం రాత్రి కారు ఢీ కొనగా పూడి వెంకటలక్ష్మి అనే మహిళ మృతి చెందింది. వివరణలు ఇలాగ ఉన్నాయి. పూడి వెంకటలక్ష్మి భవాని మాల వేసుకొని అమ్మవారికి పూజలు జరిపి అవతల రోడ్డు నుండి ఇవతలి రోడ్డుకి తిరిగి వస్తుండగా సబ్బవరం నుండి అనకాపల్లి వెళుతున్న కారు ఢీ కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు సిఐ చంద్రశేఖర్ రావు విలేకరులకు తెలిపారు ఆమె సోదరుడు ఇచ్చిన పిర్యాద్ధుకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని విలేకరులకు తెలిపారు.

# అప్పన్న ఆలయంలో వైభవంగా ఆయుధపూజ



సింహాచలం:శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో దసరా శరన్నవ రాత్రి మహెూత్సవాల్లో భాగంగా ఈ రోజు ములా నక్షత్రం నాడు శ్రీ సింహవల్లి తాయారు అమ్మ వారి సన్నిధిలో ఆయుధ పూజ వైభవంగా నిర్వహించారు పూజలో భాగంగా స్వామివారి అయుధా లను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానాచార్యులు శ్రీమాన్ రాజ గోపాల్ అలంకారీ పురోహితులు శ్రీ సీతారామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించగా ధర్మ కర్తల మండలి సభ్యులు వారణాసి దినేష్ రాజు సూరి సెట్టీ, సూరిబాబుగరుడ మాధవి, ఆలయ ఉపకార్య నిర్వహణాధికారి రాఘవ్ కుమార్ పాల్గొన్నారు.

# యోగాను విశ్వవ్యాప్తం చేయాలి

## - ఉన్నత ప్రమాణాలతో కోర్సుల నిర్వహణ

## - వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి





వీసీ ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న ప్రతినిధులు

ఆంధ్రాయూనివర్శిటీ : భారతీయ యోగ విద్యను విశ్వవ్యాప్తం చేయాల్సిన అవసరం ఉందని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. మంగళవారం ఏయూ పాలక మండి సమావేశ మందిరంలో ఏయూతో అష్టాంగ న్యూరో థెరఫి, ఆయుర్వేద అండ్ యోగా(ఏఎన్ఏవై) సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఏఎన్ఏవై నిర్వాహకులు చలసాని జుగేష్ చంద్ర గురునాథ్‌లు సంతకాలు చేసి ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఏయూ సౌజన్యంతో ఏఎన్ఏవై సంస్థ ఆరు నెలల కాల వ్యవధితో డిప్లమో ఇన్ యోగా, యోగా సర్టిఫికేట్ కోర్సులను నిర్వహించనున్నారు. ఒక్కో కోర్సులో 80 మందికి ప్రవేశం కల్పించనున్నారు. కోర్సుల నిర్వహణకు అవసరమైన సిలబస్, కోర్సు నిర్వహణను ఏయూ పర్యవేక్షిస్తుంది. యోగా విద్య, శిక్షణ, పరిశోధన రంగాలలో ఏయూతో ఏఎన్ఏవై సంస్థ పనిచేస్తుంది.

ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించే దిశగా వర్సిటీ నిరంతరం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్‌యు భానుకుమార్, విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం




విశాఖపట్నం : వైదిక విజ్ఞాన విపంచి శంకర మఠం సంయుక్త ఆధ్వర్యంలో హిమాన్సు ప్రసాద్ గారి సారధ్యంలో విశాఖపట్నం ద్వారకానగర్ శంకర మఠం ప్రాంగణంలో చల్లని వాతావరణంలో ఉభయ దేవేరులతో కూడిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులకు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ఉత్సవ మూర్తులతో శ్రీ వైఖానస ఆగమ సాంప్రదాయంలో పి రంగనాథాచార్యులు కన్నులపండువగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు నాదం వేదం సంకీర్తన నృత్యములతో నిర్వహిస్తున్నారు కార్యక్రమంలో భాగంగా ఈరోజు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారికి కళ్యాణ మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది స్వామివారికి నిర్వహించిన మంగళ హారతుల సేవప్రత్యేకతను సంతరించుకుంది కార్యక్రమంలో హిమాన్సు ప్రసాద్ హరిభానుప్రసాద్ ఉమా దంపతులు ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్ సెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల

## - 98.6 శాతం మంది అర్హత

## - కన్వీనర్ ఆచార్య కె.విశ్వేశ్వర రావు



ఫలితాలు విడుదల చేస్తున్న కన్వీనర్ కె.విశ్వేశ్వరరావు

ఆంధ్రాయూనివర్శిటీ : రాష్ట్ర వ్యాప్తంగా బిఈడి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎడ్ సెట్ 2021 ప్రవేశ పరీక్ష ఫలితానలు మంగళవారం సాయంత్రం ఏయూలో విడుదల చేశారు. ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో పరీక్ష ఫలితాలను ఎడ్ సెట్ కన్వీనర్ ఆచార్య కె.విశ్వే శ్వర రావు విడుదల చేశారు. అనంతరం పరీక్ష ఫలితాలను వెల్లడించారు. ప్రవేశ పరీక్షకు 15638 దరఖాస్తు చేయగా, 13619 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. వీరిలో 13428 పరీక్షలో ఉత్తీర్ణత సాధించడంతో ఉత్తీర్ణత శాతం 98.60 శాతంగా నమోదయింది. సెప్టెంబరు 21వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 69 కేంద్రాలలో ఎడ్ సెట్ ప్రవేశ పరీక్షను నిర్వహించారు.

**ర్యాంకర్ల వివరాలు...** : బయాలాజికల్ సైన్సెస్లో తూర్పుగోదావరికి చెందిన పి.మణితేజ, ఇంగ్లీషు మెథడాలజీలో తూర్పుగోదావరిజిల్లాకు చెందిన ఏ.వరపర్ద్, మేథమేటిక్స్ మెథడాలజీలో పశ్చిమగోదావరికి చెందిన ఎస్.హిమబిందు, ఫిజికల్ సైన్స్ మెథడాలజీలో బి. రాజ శేఖర్, సోషల్ సైన్సెస్ మెథడాలజీలో వి. దిలీప్ సూర్యతేజలు మెదటి స్థానంలో నిలచారు.

# విజయభాను సంపాదకీయం

## పెనుసవాలుగా పర్యావరణం

వ్యవసాయం-పర్యావరణ యూనిట్‌గా స్థానిక సాంకేతిక పద్ధతులకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహార, పోషక వ్యవస్థల్లో నష్టాలను నివారించాలి. పంటల మార్పిడి, జీవ సేంద్రియ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు, పర్యావరణ వ్యవస్థతో ఇమిడ్చి, ఆధునికతను జోడించడం ద్వారా వ్యవసాయాన్ని సుస్థిరపరుచాలి. భూమి ఆరోగ్య పరిరక్షణ, నీటి సంరక్షణ, భూసారం పెంపొందింపు, నేల కోతను నివారించటం ద్వారా ఉత్పాదకతను పెంచడం దీర్ఘకాలిక లక్ష్యంగా ఎంచుకోవాలి. పర్యావరణ మార్పులను ఎదుర్కొనేందుకు కేవలం భారత్ అనుకుంటేనే కాదు, స్థానిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో సమగ్ర కార్యాచరణ అవసరం. కోపెన్ హాగెన్ సదస్సులో నిర్ణయించినట్లుగా ఉద్గారాలను తగ్గించటం ద్వారా ఉష్ణోగ్రత పెరుగకుండా భారత్ కృషిచేయాలి. పర్యావరణ మార్పులకు అనుకూల విధానాలను రూపొందించుకుంటూనే, అభివృద్ధి చెందిన దేశాలు కార్బన్ ఉద్గారాల విడుదలకు మూల్యం చెల్లించేవిధంగా ఒత్తిడి తెస్తేనే పర్యావరణం పరిరక్షించబడుతుంది. పర్యావరణ మార్పులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఫలితంగా ఆహారభద్రతపై నీలినీడలు అలుముకున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పటికే యుద్ధ ప్రాతిపదికన హరితహారంతో మొక్కలు వనాల పెంపకం చేపట్టింది. అనావృష్టిని ఎదుర్కొనేందుకు చెరువుల పునరుద్ధరణ దాదా పు పూర్తయ్యింది. పంటల వైవిధ్యీకరణకు బాటలువేసింది. దీంతో పర్యావరణ మార్పులు విపరీతంగా చోటు చేసుకున్న ప్పటికీ, సాగును సజావు గా సాగించేందుకు సాగునీటి ప్రాజెక్టులను పూర్తిచేస్తున్నది. ఒక్క మాట లో చెప్పాలంటే, పర్యావరణ మార్పులను తట్టుకునేందుకు, తెలంగాణ ప్రభుత్వం ముందస్తుగానే తయారైందని తెలుస్తున్నది. వాతావరణ మార్పులతో అభివృద్ధి దేశాల్లో ఆహారధా న్యాల ఉత్పత్తి తరిగిపోతున్నది. మరో రెండు సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పెరిగి తే దేశంలో ప్రధాన ఆహారపంట వరి ఉత్పాదకత హెక్టారుకు ఒక టన్ను తగ్గిపోనున్నది. 2050 నాటికీ ఒక్క డిగ్రీ ఉష్ణోగ్రత పెరిగినా, దేశంలో మరో ప్రధాన ఆహారపంట గోధుమ ఉత్పాదకత తగ్గిపోతుంది. సాగుకు అనుకూల భూమి తగ్గిపోనున్నది. ప్రస్తుతం సాగు చేస్తున్న పంటరకాలు సాగుకు పనికిరావు. ఏడాదికి ఒక్క మన దేశంలోనే దాదాపు 70 లక్షల టన్నుల మేర ఉత్పత్తి పడిపోనున్నది. దీనికితోడు ఆకస్మిక వరదలు, వర్షాల లేమి సంభవించనున్నాయి. 2009లో సంభవించిన అననుకూల వర్షాభావ పరిస్థితుల వల్ల, ఒక కోటి 50 లక్షల టన్నుల వరి, 40 లక్షల టన్నుల ఇతర ఉత్పత్తి పడిపోయింది. పర్యావరణ మార్పుల వల్ల, అసాధారణ పరిస్థితులు భారత వ్యవసాయంలో చోటుచేసు కుంటున్నాయి. అసాధారణ వాతావరణ పరిస్థితులున్న దేశాల్లో భారత్ ప్రపంచంలోనే మూడో స్థానంలో ఉన్నది. ఒక్క 2015లోనే దేశంలో 15 రాష్ట్రాలు వీటి ప్రభావాన పడితే, దాదాపు 33 శాతం పంటల సాగు విస్తీర్ణం దెబ్బతిన్న ది. ఇరువై వేల కోట్ల రూపాయల పైనే రైతులు నష్టపోయారు. పంటల బీమా లాంటి పథకాలతో ఆదుకుంటే తప్ప, రైతు సాగులో నిలబడలేరని భారత హరితవిప్లవ పితామహులు స్వామినాథన్ గుర్తుచేయాల్సి వచ్చిం ది. ఇది దేశ ఆహారభద్రతకు ప్రత్యక్ష హెచ్చరిక. ఎంత త్వరగా పరిష్కారం వెతికితే, అంత త్వరగా దేశం, ఆహార భవిష్యత్తు భద్రంగా ఉంటుంది. తెలుగు రాష్ట్రాలకు మరిన్ని పర్యావరణ సవాళ్లు పొంచి ఉన్నట్లు ప్రపం చబ్యాంకు షాక్ వేవ్స్' నివేదిక తెలుపుతున్నది. పర్యావరణ మార్పుల ప్రభావాన్ని గత 25 ఏండ్లలో అధ్యయనంలో 14 శాతం ప్రజలు పేదరి కం నుంచి బయటపడితే, ఏడాదికి సరాసరిన 12 శాతం ప్రజలు మళ్లీ పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. ఎండల తీవ్రత, వర్షాల లేమి వల్ల, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గత 25 ఏండ్లలో 15 వేల మందికి పైగా పేదలు చనిపోయారు. ప్రపంచంలో సూడాన్ దేశం తర్వాత, అత్యధిక మరణాలు జరిగినయి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే. 2030 నాటికీ ఐదు శాతం మేర ఆహారధాన్యాల ఉత్పత్తి పడిపోతుంది. దీంతో పేదరికం పెరుగనున్నది. 2030 నాటికీ పేదరిక నిర్మూలన చర్యలు చేపట్టకపోతే, పేదరికం 30 శాతానికి చేరుకోనున్నది. కరువు, నీటికొరత, తద్వారా పంట నష్టాల వల్ల పంటల దిగుబడులు తగ్గి ఆహారకొరత పెరగనున్నదని నివేదిక తెలిపింది.

# కళింగ సీమ కోసం

**- ఎంపీ విజయసాయిరెడ్డికి వినతిపత్రం సమర్పించిన కార్పొరేషన్ చైర్మన్ తిలక్**



విశాఖపట్నం : వైఎస్ఆర్ సీపీ ఉత్తరాంధ్ర ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు వి. విజయసాయి రెడ్డి ని కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ ,డైరెక్టర్లు కలిసి కళింగ సామాజిక వర్గానికి అవసరమైన సత్రాలు, కళ్యాణమండపం, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ఉత్తరాంధ్రలో ని విశాఖ, శ్రీకాకుళంలో స్థలం కేటాయించాలని వినతి పత్రాన్ని సమర్పించారు అలాగే సింహాచలం, తిరుపతి, శ్రీశైలం వంటి క్షేత్రాల్లో ప్రత్యేక సామాజిక సత్రాల్ని ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేరడ తిలక్, డైరెక్టర్లు బెండాళం పద్మావతి, రవీంద్ర భరత్ ,పైడి శ్రీనివాసరావు, హేమసుందర్ రాజు, కళింగ కుల నాయకులు బెండాళం బాలకృష్ణ జగదీష్ ,గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# 48వ వార్డులో దసరా వెలుగులు

*- నిన్నటి వరకు చీకటి - నేటి నుంచి వెలుగులు*

*- బాపూజి నగర్, ఇందిరానగర్ -2,3,4 లలో వీధి లైట్లు వేయించిన దృశ్యం*

*- హర్షం వ్యక్తం చేసిన స్థానిక ప్రజలు*

*- గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం*

*- కొండవాలు ప్రాంత అభివృద్ధే ధ్యేయం*







కంచరపాలెం : ఉత్తర నియోజకవర్గం 48వ వార్డులో వార్డ్ కార్పొరేటర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల.కవిత అప్పారావు మంగళవారం నాడు వార్డులో గల కొండవాలు ప్రాంతలలో బాపూజి నగర్,ఇందిరానగర్ -2,3,4 లలో పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అభిష్టం మేరకు సుమారు 25 వీధి దీపాలు ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా గంకల.కవిత అప్పారావు నేరుగా ప్రజల మధ్యకు వెళ్లి జీవీఎంసీ ఎలక్ట్రికల్ అధికారులను సమన్వయం చేసుకుంటూ వార్డులో విద్యుత్ కాంతులను ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా దసరా పండుగ రాకముందే వీధిలో విద్యుత్ కాంతులు వెల్లువిరించడం పట్ల వార్డ్ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమం తమ వార్డ్ సమస్యలు సత్వార పరిష్కారం అవుతున్నాయని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కవి సమయం

### సర్వశ్య శరణాగతి

మనసా, వాచా కర్మణా, ఆత్మ శరణాగతి భావంతో
త్రికరణ శుద్ధిగా పరమాత్మ శరణ్యమే
ఆనందమయ జీవితానికి సోపానం
పిపీలికాది పర్యంతం సకల
చరా చర సృష్టికి అభయ హస్త మందించి
కష్టాల కడలి నుండి తప్పించి
శోకతృప్త హృదయాలకు స్వాంతన నందించే
పరమాత్మ కరుణా రస విధానం అపూర్వం
పరమాత్మ నీడలో సాగుతూ
పరమాత్మ పై సమస్త భారము వుంచి
మర్కట కిశోర, భ్రమర కీటక
మార్జాల కిశోర న్యాయాలే భక్తి మార్గంలో
అనుసరించవలసిన విధానాలుగా నిర్వచనం
మనల్ని పరికరములుగా భావించి
సమస్త కర్మ ఫలములను పరమాత్మకు
అర్పించడమే సిసలైన సాధన

...కవిత రచన :
సి . ప్రతాప్

## పంచాంగం

మాసం : ఆశ్వీయుజం; తిథి : అష్టమి రా.11.39; పూర్వాషాడ మ.2.50; వ.రా.10.25ల 11.56.

బుధవారం 13-10-2021

**మేషం** : భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది. **వృషభం** : స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదుర్కొనక తప్పదు. రావలసిన ధనం సకాలంలో అందుట వలన పొదుపు దిశగా మీ ఆలోచనలుంటాయి. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు. **మిథునం** :విద్యార్థులకు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. కోర్టు వ్యవహారాలు, మీ పాత సమస్యలు పరిష్కార దిశగా సాగుతాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి అందుకు తగిన ప్రోత్సాహం లభిస్తాయి. బంధుమిత్రుల రాకపోకలు కుటుంబీకులతో ఉల్లాసంగా గడుస్తుంది. **కర్కాటకం** : ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఓర్పు, నేర్పు వ్యవహరించవలసివస్తుంది. స్త్రీలకు వాహనం నడుపుతున్నప్పుడు ఏకాగ్రత అవసరం. సోదరీ సోదరుల మధ్య అవగాహన కుదురుతుంది. బంధువుల కోసం ధనం విరివిగా వ్యయం చేయవలసివస్తుంది. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు. **సింహం** : మొక్కుబడులు తీర్చుకోవాలనే మీ సంకల్పం నెరవేరుతుంది. రిప్రెజెంటేటివ్‌లు, కొబ్బరి పండ్లు, పూలు కూరగాయలు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. బంధువుల నుంచి ఒత్తిడి, మొహమాటాలు ఎదుర్కొంటారు. ఎదుటివారిని అతిగా విశ్వసించటం మంచిది కాదని గమనించండి.. **కన్య** : కొత్తగా చేపట్టిన వ్యాపారాలలో పోటీతత్వం ఆందోళన కలిగిస్తుంది. నిరుద్యోగులకు ఇంటర్వ్యూల్లో ఏకాగ్రత ముఖ్యం. హోటల్, కేటరింగ్ రంగాలవారికి లాభదాయకంగా ఉంటుంది. ముఖ్యమైన వ్యవహారాల్లో ఎదుటివారిని సలహా అడగడం మంచిదని గమనించండి. మీ జీవిత భాగస్వామి సలహా పాటించి లబ్ధి పొందుతారు. **తుల** : విందులు, దైవ పుణ్యకార్యాల్లో పాల్గొంటారు. ఉపాధ్యాయులకు సదవకాశాలు లభిస్తాయి. మీ కళత్ర ఆరోగ్యంలో అధికమైన జాగ్రత్త అవసరం. మీ సామర్థ్యానికి ఆశించినంత ప్రతిఫలం లభిస్తుంది. ఉద్యోగస్తులు విలువైన కానుకలు అందించి అధికారులను ప్రసన్నం చేసుకుంటారు. స్త్రీలు దైవ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. **వృశ్చికం** : ప్రైవేట్ సంస్థలలోని వారికి విదేశాలు వెళ్ళే అవకాశం లభిస్తుంది. స్తీలు విలువైన వస్తువులు చేజార్చుకునే ఆస్కారం ఉంది. ప్రముఖుల సహకారంతో మీ సమస్య పరిష్కారమవుతాయి. ఇళ్ల స్థలాలు, పొలాల అమ్మకంలో పునరాలోచన మంచిది. ఏజెంట్లకు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మినహా ఆర్థిక సంతృప్తిఉండదు. **ధనుస్సు** : విద్యార్థులు ఉపాధ్యాయులతో ఏకీభవించలేకపోతారు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతారు. బంధు మిత్రులతో సఖ్యత నెలకొంటుంది. సోదరీ, సోదరు లతో ఏకీభవించలేకపోతారు. పెద్దలను ప్రముఖులను కలుసుకుని వారికి బహు మతులు అందజేస్తారు. బ్యాంకు పనుల్లో ఏకాగ్రత వహించండి. **మకరం** : చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. రాజకీయనాయకులు సభలు, సమావేశాల్లో చురుకుగా వ్యవహరిస్తారు. మీ సంతానం విద్య, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ కనబరుస్తారు. వృత్తి, వ్యాపార రంగాల వారికి సదవకాశాలు లభిస్తాయి. **కుంభం** :నూతన ప్రదేశ సందర్శనలు ఉల్లాసాన్నిస్తాయి. సాహసకృత్యాలకు, వాదోపవాదాలకు ఇది సమయం కాదని గమనించండి. ఉద్యోగస్తులు సమర్థంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. వాతావరణంలో మార్పు రైతులకు ఆందోళన కలిగిస్తుంది. వ్యవసాయ, తోటల రంగాల వారికి వాతావరణం అనుకూలిస్తుంది. **మీనం** : వ్యాపారాభివృద్ధికి అహర్నిలు శ్రమిస్తారు. ఖర్చులు, చెల్లింపులలో ఏకాగ్రత వహించండి. అర్థాంతరంగా నిలిపి వేసిన పునఃప్రారంభమవుతాయి.

# రాష్ట్రంలో చంద్రబాబు శకునిలా తయారయ్యాడు

**- అభివృద్ధిని అడ్డుకొంటున్న ప్రతిపక్ష నాయకుడు**

**- ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలుచేయడానికి చూస్తున్న బాబు**

**- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**

శ్రీకాకుళం : మహాభారతంలో శకుని పాత్ర ఎలాంటిదో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం నాయకుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు శకునిలా తయారయ్యాడని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ, పాడిపరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం శ్రీకాకుళం వైఎస్ఆర్ కార్యక్రమంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆసరా రెండవ విడత కార్యక్రమం వలన రాష్ట్రంలో ఎంతో మంది మహిళలకు ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తుంటే వాటిని తప్పుపట్టే ప్రయత్నం ప్రతిపక్షం చేయడం సోచనీయం అని అన్నారు. డ్వాక్రా మహిళలకు మీరు రుణమాఫీ చేస్తామని చంద్రబాబు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు మాఫీ చేయలేదు కాబట్టే జగన్మోహన్ రెడ్డి పాద యాత్ర సమయంలో మహిళలు కోరారు. మహిళలకు ఆరోజు ఇచ్చిన హామీ దశలవారీగా రుణమాఫీ చేసి ఆసరాగా నిలబడతాం అని అదే క్రమంలో ఆసరా పథకం ద్వారా మహిళల ఖాతాలలో డబ్బులు జమ చేస్తున్నాం మని అన్నారు. ఎన్నికల్లో గెలవడాని కోసం వాగ్ధానాలు చేయడం కాదు. ఆ వాగ్ధానాలను నిలబెట్టుకోవడం నాయకుడి లక్షణం అని తెలిపారు. 2014 ఎన్నికల్లో వాగ్ధానాలు చేసి విస్మరించిన నాయకుడు చంద్రబాబు ఆయన జగన్మోహన్ రెడ్డి కోసం మాట్లాడటం చూస్తే విడ్డూరంగా ఉందని అన్నారు. మహిళల అభివృద్ధికి అడుగడుగునా అడ్డుతగులుతన్న చంద్రబాబును మహాభారతంలో శకునితో పోల్చు కోవచ్చి తెలిపారు. పాచికలు ఆటలో ఎంతో ప్రావీణ్యం ఉన్న శకుని లాగ ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను, అభివృద్ధిని కోర్టులకు ఎక్కి అడ్డుకోవడంలో చంద్రబాబుకు ప్రావీణ్యం ఉందని ఎద్దేవా చేశారు. మహిళల హక్కులను, సంక్షేమాన్ని, అభివృద్ధిని కోర్టుల ద్వారా అడ్డుకోవడం చంద్రనాబుకు సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. ఇళ్ల పట్టాలను, ఇళ్ల నిర్మాణాలను, ఇంగ్లీషు మీడియం చదువులను ఇలా ఒక్కోక్కటిగా తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం శకునిలా మారి కోర్టుల ద్వారా కుట్రలు చేస్తున్న ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు అని విరుచుకు పడ్డారు. చంద్రబాబు కి రాష్ట్ర ప్రజలు తమ ఓటుతో కళ్లు పిడిచినా ఇంకా బుద్ధి లేదు మహిళల అభివృద్ధిని, మనుగడను అడ్డు తగిలి భంగం కలిగిస్తే చరిత్రలో వారికి నాశనమే తప్ప లాభం జరగలేదని చరిత్రలు చెబుతున్నాయని అన్నారు. మహాభారతంలో కౌరవలు ఆస్థలు, అధికారం కోసం అన్యాయంగా పాండవులను వనవాసం చేస్తే చివరికి జరిగింది ఏమిటని ప్రశ్నించారు. కుట్రలతో కుతంత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టించి మహిళల అభివృద్ధికి ఆటంకం కలిగించడం పేద ప్రజల అభివృద్ధిని అడ్డుకోడం జరిగితే ఈ సారి చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెబుతారని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు, కళింగకోమటి కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అందవరపు సూరి బాబు, నర్సింహులు, రాజశేఖర్, మహాలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.



# తుఫాన్ వలన పోయిన రహదారులను వెంటనే బాగుచేయాలి

## జెడ్పీటీసీ ధీసరి గంగరాజు





అనంతగిరి : అనంతగిరి మండలం ఎగువ శోభ పంచాయతీ మరదగుడ కాఫీ ప్లాంటేషన్ నుండి జాముగుడ, కమలపూరం, పూలగుడ గ్రామాల మీదుగా ఎగువశోభ కు వెళ్ళే రోడ్డుకు అనంతగిరి జడ్పీటీసీ దీసరి. గంగ రాజు తుఫాన్ వలన పోయిన రోడ్డును చూడ డం జరిగింది

ఇటీవల కురిసిన గులాబ్ తుఫాను దాటికీ రోడ్డు కొట్టుకుపోవడంతో ఆటో,బైక్, జీపు, అత్యవసర 108 వాహనాలు వెళ్ళడం కూడ అవకాశం లేదు. వారం రోజుల క్రితం జాము గుడ గ్రామస్తుడు సోమేల సీతారాం ప్రమాదం వలన పొలం గట్టు నుండి జారిపడి వాహనాలు లేక డోలీ మోతతో ఆసుపత్రికి తెచ్చే లోపు ప్రాణాలు విడిచాడు. అద్వాన్నంగా ఉన్న రోడ్డును మరమ్మతులు చేపట్టి జాతీయ ఉపాది పథకం ప్రోగ్రామ్ అధికారి ఏపిఓ పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నిధులు కేటాయించి రోడ్డు మరమ్మతులు చెయాలని అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాంగి. రవీంద్ర, సాగర గాసి, వెనెకెల జగన్నాథం, సోమేల గోవింద్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గుమ్మ పంచాయతీ రహదారి అస్తవ్యస్తంగా మారిన రోడ్డు



అనంతగిరి : గుమ్మ పంచాయితి చెరుకు బిడ్డ గ్రామం నుండి కరివేసుకు వెల్లేరహదారి గులాబి తుపాను వలన రోడ్డు పెద్ద పెద్ద గుంతలు బురద అవడంతో కనిసం బైకులుకూడ వెల్లేఅవకసం లేక పోవడంతొ రోడ్డును శ్రమదానం చేస్తున్న వై ఎస్ ఆర్ సి పి యువ నాయకులు కృష్ణ మూర్తి నాయుడు. పాడి జాగరపు.శ్రీను వరుడ్డు నెంబర్ శెట్టి.దేముడు మాజి ఉపసర్పంచు బిడ్డ దేముడు మరియు కార్యకర్తలు తదితరులు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా, క్లీన్ ఇండియా కార్యక్రమం

భీమునిపట్నం : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా, గ్రీన్ ఇండియా కార్యక్రమం తగరపువలస దగ్గర మూడుగుళ్ళు అమ్మవారి వెనుక జరిగినట్లు విభాగ్ ఎస్.ఎఫ్ డి కన్వీనర్ లొడగల అచ్చిబాబు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన గ్రామం శుభ్రంగా ఉంటె అందరి ఆరోగ్యం బాగుంటుందనీ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనీ ఆయన కోరారు.ఆర్గనైజేషన్ నిరంతరం విద్యార్థుల యొక్క సమస్యలపై పోరాడుతూ వారి యొక్క సమస్యలను పరిష్కరించడంతో పాటు శుభ్రత విషయంలో ముందుంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్, రాజేష్, గురునాయుడు, గణేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కి అంతరాయం

భీమునిపట్నం : ఈ రోజు అనగా తేది 13.10.2021 ఉదయం 7 నుండి 9 గంటల వరకు 132 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్ మర మ్మత్తుల నిమిత్తము. గ్రేటర్ మున్సిపాలిటీ భీమిలి మరియు భీమిలి మండలం లో పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండ దనీ భీమిలి డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్‌పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించ వలసినది గా కోరారు.

# తెలుగుదేశం పార్టీకి యువతే ఆదర్శం

## టీడీపీ భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం: నూతనంగా ఎంపికైన తెలుగు యువత అనుబంధ కమిటీ సభ్యులు భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ కోరాడ రాజబాబుని భీమిలి పార్టీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. విశాఖ పార్లమెంటరీ కమిటీ తెలుగు యువత ఉపాధ్యక్షులు లొడగల జానకిరామ్, కార్యదర్శి జరజాపు పాపారావులను కోరాడ రాజబాబు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కోరాడ రాజబాబు మాట్లాడుతూ 2024లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలో తెలుగుదేశం పార్టీ విజయ డంఖా మోగిస్తుందని అన్నారు. తెలుగుదేశం పార్టీకి యువతే ఆదర్శమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధినాయకులు నారా చంద్రబాబు నాయుడు యువతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. భీమిలి నియోజకవర్గంలో మరలా తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వచ్చేవిధంగా యువత ప్రధాన పాత్ర పోషించాలని కోరాడ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి డి.ఏ.ఎన్.రాజు, యువ నాయకులు బోని సురేష్, గణేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న ను దర్శించుకున్న పెళ్లి సందడి చిత్ర బృందం





సింహాచలం : శ్రీ వరహా లక్ష్మి నృసింహ స్వామి వారిని పెళ్లిసందడి సినిమా హీరోరోషన్ హీరోయిన్ శ్రీ లీల డైరెక్టర్ గౌరి రేణుక తదితర చిత్ర బృంద సభ్యులు మంగళవారం దర్శించుకున్నారు. వీరికి ఏఈఓ రాఘవ కుమార్ వీరికి సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికి స్వామి వారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి స్వామి వారి ప్రసాదము అంద జేశారు. పలువురు భక్తులు చిత్ర బృందం తొ సెల్ఫిల తో సందడి చేశారు.

# ఘనంగా కారుణ్య ఆత్మీయ కలయిక..



పాడేరు : స్థానిక గుడివాడ కారుణ్య సంఘ కుటుంబ సభ్యుల ఆత్మీయ కలయిక మంగళవారం ఘనంగా నిర్వహించారు. గొందురు లో గల ప్రెస్ క్లబ్ వద్ద కళ్యాణం, సింహాచలం, సూర్యారావు ఆధ్వ ర్యంలో సంఘ సభ్యుల కుటుంబ ఆత్మీయ కలయిక ఏర్పాటు చేశారు. సంఘ కాపరి రెవరెండ్ డాక్టర్ బి సప్ దైవ కృప చిక్కాల, గ్రేస్ వినోల్య దంపతులు ముఖ్య విశిష్ట అతిథు లుగా పాల్గొన్నారు. ఆత్మీయ కల యిక కు సంఘ కుటుంబసభ్యులంతా ఆటపాటలతో ఉల్లాసంగా రోజంతా గడిపారు.ఆటపాటలు, క్విజ్, పోటీలలో గెలుపొందిన వారికి చిరు బహుమతులు దైవజనుల చేతుల మీదుగా అందజేశారు. సంఘ సభ్యులు దైవజనుల దంపతులకు శాలువా కప్పి సన్మానించి గజ మాలలు వేసి ఘనంగా అభినందించారు. అనంతరం సభ్యులందరు ప్రేమ విందు స్వీకరించి సంఘ కుటుంబ సభ్యులందరూ ఐక్యతగా ఉండి ఆనందంగా గడపాలని, దేవుని కృపతో ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో...

సంఘ సభ్యులు కృష్ణ మాస్టారు, మార్క్ మాస్టారు ,బుచెస్ మాస్టారు, చంద్రమ్మ ,రాధా ,సుజాత ,వాసు, సుమతి, మణి తదితరులు పాల్గొన్నారు.

## 35వ వార్డులో సరస్వతిదేవి అవతారంలో ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గాలమ్మ అమ్మవారికి

# పట్టు వస్త్రాలు, పసుపు, కుంకుమలు సమర్పించుకున్న

## 35వవార్డు జివియంసి కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు దంపతులు



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంక్షేమం కోసం ప్రజలు అందరూ సుఖంగా ఉండేలా పూజలు నిర్వహించారు 35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు. ప్రజలు కి ఇచ్చిన మాట ప్రకారం ఇలాంటి కరోనా సమయంలో ఈ రాష్ట్రంను ముందుకు నడిపిస్తున్న నాయ కులు మన వైయస్ జగన్ మోహన్ రెడ్డి అని చెప్పారు. మన 35 వ వార్డు లో కొలువు తీరిన శ్రీశ్రీ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి కి శరన్నవరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా మంగళవారం సరస్వతి అమ్మవారి అవతారం సంద ర్భంగా చాలా ప్రతిష్టాత్మకంగా 35వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు దంపతులు అమ్మవారి కి పట్టు వస్త్రాలు పసుపు, కుంకుమ, పండ్లు, పువ్వులు సమర్పించారు. అనంతరం పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి ఒక పెద్ద కొడుకు లాంటి వారు అని, ఈ విధంగా పారదర్శకంగా పరిపాలన రాష్ట్రంలో సుభిక్ష పరిపాలనా చేస్తున్నారు అని చెప్పారు. దుర్గాలమ్మ అమ్మవారి దర్శనం కి వచ్చిన భక్తులు కి విద్యార్థులకు సరస్వతి అమ్మవారి దీవెనలు అందరూ కి ఉండాలని ప్రజలు చల్లగా సుఖంగా ఆనందంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో 35వ వార్డు వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో

# సిల్వర్ మెడల్ సాధించిన శీరంరెడ్డి సిద్ధార్థా



సబ్బవరం : జాతీయస్థాయి కరాటీ ఛాంపియన్ షిప్ పోటీలలో శీరంరెడ్డి సిద్ధార్థ ద్వితీయ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించాడు. స్వర్ణ భారతి ఇండో స్టేడియం లో గంటా కనకారావు మెమోరియల్ జాతీయ స్థాయి కరాటీ ఛాంపియన్ షిప్ పోటీలు శని, ఆదివారం రెండు రోజులు నిర్వహించారు. ఈ పోటీలలో...

సబ్బవరం సన్ రీజ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో తొమ్మిదో తరగతి చదువుతున్న శీరంరెడ్డి సిద్ధార్థ ఈ పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానములో సత్తా సాటి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ సత్తిరెడ్డి, అధ్యాపక సిబ్బంది జాతీయస్థాయిలో కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో సిల్వర్ మెడల్ గెలుచుకున్న సిద్ధార్థా కు అభినందనలు తెలియజేశారు. అలాగే తల్లి దండ్రులు, మిత్రులు సంతోషం వ్యక్తం చేసి హర్షం వ్యక్తం చేశారు.

## పార్లమెంటరీ జిల్లా

# టీడీపీ సెక్రటరీగా అప్పారావు



పరవాడ:విశాఖ పార్లమెంటు తెలుగుదేశంపార్టీ జిల్లా తెలుగు యువత సెక్రటరీగా పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసి పరిధి పరిధి దేశపాత్రుని పాలెంకు చెందిన కరణం అప్పారావును పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు విశాఖ తెలుగు దేశంపార్టీ కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు వెలు వడ్డాయి. అప్పారావును విశాఖ పార్లమెంటరీ జిల్లా తెలుగుయువత సెక్రటరీగా నియమించి నందుకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు హర్షాన్ని వ్యక్తం చేసారు.తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి రావడానికి కారణమైన మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తికి,టీడీపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడుకు,79 వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావుకు,ఈ సందర్భంగా కరణం అప్పారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.విశాఖ పార్లమెంటరీ జిల్లా తెలుగుయువత సెక్రటరీగా పార్టీ పెద్దల సలహాలు,సూచనలతో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఈ సందర్భంగా అప్పారావు తెలిపారు.

## ఫ్లిప్ కార్ట్ హోల్‌సేల్ 'బిగ్ బిలియన్ డేస్' పండుగ కార్యక్రమంలో ఇ-కామర్స్ బాటలో 70 శాతం మంది కిరాణా దుకాణదారులు, రిటైలర్లు

విశాఖపట్నం : దేశీయంగా వృద్ధి చెందిన ఫ్లిప్ కార్ట్ గ్రూప్ డిజిటల్ బి2బి మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ వరుసగా రెండో ఏడాది 'ది బిగ్ బిలియన్ డేస్' ను ప్రారంభించి దేశవ్యాప్తంగా కిరాణా వ్యాపారులు, రిటైలర్లకు పండుగ సంబరం అక్టోబర్ 10న ముగిసింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే, ఈసారి దేశవ్యాప్తంగా 70 శాతం మంది కిరాణా దుకాణదారులు, రిటైలర్లు ఇ-కామర్స్ బాటలో పయనించారు. పండుగ సందర్భంగా 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో పదివేలకు పైగా పిన్ కోడ్ లలో 5 లక్షలకు పైగా కిరాణా వ్యాపారులు ఈ వేదికపై ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ బెస్ట్ ప్రైస్ స్టోర్స్ ద్వారా షాపింగ్ చేశారు. ఈ సందర్భంగా ఫ్లిప్ కార్ట్ హోల్ సేల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ ఆదర్శ్ మీనన్ మాట్లాడుతూ కిరాణ వ్యాపారులు, రిటైలర్లకు డిజిటైజేషన్ ను అందించడం ద్వారా మేం అందించేవి లువను మెరుగుపరిచేందుకు తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు.

## ఉత్తమ సేవలందించిన సిబ్బందికి అవార్డులు

మాకవరపాలెం : కోవిడ్ సమయంలో ఉత్తమ సేవలు అందించిన వైద్య, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలకు అవార్డులు అందాయి. ఈ మేరకు తామరం ఏఎన్ఎం చిన్నమ్మలు, జి.నగరం అంగన్వాడీ కార్యకర్త ప్రభావతి, తామరం ఆశ కార్యకర్త పద్మలకు నర్సీపట్నం డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రశాంతి అవార్డులు అందించారు.

# ఘనంగా అన్నసమారాధన



ములగాడ : శ్రీశ్రీశ్రీ దుర్గా దేవి నవరాత్రులు సందర్భంగా గాజువాక ఆర్ టి సి డిపో దగ్గర గల శ్రీ విజయ దుర్గంబిక అమ్మవారి ఆలయం వద్ద అన్నసమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిధులుగా విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబు, బీజేపీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంస్కృతి సాంప్రదాయాలను బావి తరాలకు అందించ వలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. శ్రీశ్రీశ్రీ విజయదుర్గ అమ్మ వారి దేవాలయ వ్యవస్థాపకులు, గాజువాక డిపో ఆర్ టి సి కార్మికుల యూనియన్ నాయకులు శంకరరావు మాట్లాడుతూ ప్రతీ ఏడాది దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అన్నసమారాధన కార్యక్రమాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో భక్తులు, ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నేరడవలస రోడ్డును పరిశీలించిన తహశీల్ధార్ వెంకట వరప్రసాద్



అనంతగిరి : అనంతగిరి మండలంలోని భీమపోలు పంచాయతీనేరడవలస గ్రామమునకు భీంపోలు మెయిన్ రోడ్ నుంచి రహదారి వేయుటకు స్థల పరిశీలన నిమిత్తం తాసిల్దార్ వెంకట వరప్రసాద్ సర్వేర్ శ్రీనివాసరావు వచ్చారు స్థలం చూసి ఇచ్చట కలవర్టులుకట్టాలి బ్రిడ్జి వేయాలి కనుక రోడ్డు మంజూరు అయినట్లయిన స్థలం రైతులు వద్ద నుంచి తీసుకోవచ్చని తెలిపారు నేరేడు వలస గ్రామ రైతులు పాడేరు సబ్ కలెక్టర్ వారిని కలిసి మా గ్రామంనకు రహధారి లేక మేము చాలా ఇబ్బంది పడుతున్నాము అని తెలుపగా సబ్ కలెక్టర్ వారు అనంతగిరి తాహసీల్దార్ వారికి స్థల పరిశీలన చేయమని ఆదేశించియున్నారు ఆదేశాల మేరకు తహసీల్దార్ వచ్చి రహదారి చూసి సబ్ కలెక్టర్ వారికి తెలియపరుస్తామని తెలిపారు ఈకార్యక్రమంలో సర్వేయర్లు, శ్రీనువాసరావు, బాలకృష్ణ, సర్పంచ్ జన్నిభీమాలమ్మ, జన్నిరాము ఎమ్పీటీసి శిరగం అశోక్, పంచాయతీ మెంబర్లు, లక్ష్మణ రావు,జన్ని శ్రీనువాసరావు, మాదలకన్నయ్య, ఈశ్వర రావు, నేరడవలస గ్రామస్తులు, పాల్గొన్నారు.

# నిత్యావసర సరుకులు పంపిణీ



అనంతగిరి : క్రైస్ట్ మిషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంత గిరి మండలము చిలకల గడ్డ దాసరి తోట గ్రామ ప్రజలకు నిత్యావసర సరుకుల కిట్టు అంద జేయడం జరిగింది ఈ కార్యక్రమంలో క్రైస్ట్ మిషన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అధ్య క్షుడు పాస్టర్ పి.వి శ్యామ్ చేతుల మీదగా 50 కుటుంబాలకు నిత్యా వసర సరుకులు అందిం చడం జరిగింది. ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథులు గౌరవనీయు లైన టువంటి తడ బరికి మితులు వైఎస్ఆర్సి పి ప్రధాన కార్యదర్శి చిలకల గడ్డ ఎంపీటీసీ గౌరవనీయులు పటాస్ శంకర్రావు, విఆర్వో చిలకల గడ్డ మజ్జి అప్పారావు, చిలకల గడ్డ ప్రెసిడెంట్ చంపి ఈశ్వరరావు, వార్డు మెంబర్ మరియు వాలెంటర్లు బి.ప్రేమ్ కుమార్, ఆర్.బి ప్రమీల, సిఎంఎఫ్ టీం పాస్టర్ బి.డానియల్ పాస్టర్ కె తిమోతి, పాస్టర్ బి.విశ్వాసి పాస్టర్ జాన్ వెస్లీ ఆధ్వర్యంలో ఘనముగా జరిగింది

## జనసైనికుడి కుటుంబానికి

# రూ.2లక్షల ఆర్థిక సాయం అందజేత



గొలుగొండ : జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన గొలుగొండ మండలం కొంగసింగి గ్రామానికి చెందిన యలమంచిలి శివ కుటుంబానికి కొంగసింగి జనసేన కార్యకర్తలు, అభిమానులు, నాయ కులు సహాయ సహకారాలతో శివ కుటుంబానికి జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గం నాలుగు మండలాల అధ్యక్షులతో పాటు టౌన్ అధ్యక్షులు సమక్షంలో మంగళవారం జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మిరెడ్డి శివశంకర్ చేతుల మీదుగా రూ.2లక్షల చెక్కును కుటుంబానికి అందించి భరోసా కల్పించారు. నర్సీపట్నం జనసేన పార్టీ ఎప్పుడూ జనసైనికుల వెంటే ఉంటుందని తెలియజేస్తూ చెక్కుని శివ కుటుంబా నికి అందజేశారు. ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ పార్టీ చేయని విధంగా ప్రమాదవశాత్తు మరణిస్తే ఐదు లక్షల రూపాయల బీమా ఒక జనసేన పార్టీ మాత్రమే ఇస్తుందన్నారు. అటువంటి సేవా భావం కలిగిన పార్టీ జనసేన పార్టీ అన్నారు. ఇటీవలే మరణించిన శివ కుటుంబానికి నర్సీపట్నం జనసైనికులు అందరూ ఈ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చిన వారందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో కరోనా కష్టకాలంలో సేవా కార్యక్రమాలతో పాటుగా జనసైనికులకు అండదండగా ఉండేందుకు జనసైనికులు భరోసా కల్పించే విధంగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జనసేన కొంగసింగి అధ్యక్షులు సఖిరెడ్డి మణిబాబు మాట్లాడుతూ మా గ్రామంలో ఉన్న జనసైనికులు అందరూ కూడా ఇటీవలే మరణించిన శివ కుటుంబానికి అండగా ఉండాలని, మా వంతు సహాయ సహకారాలతో మేమందరం ఏర్పాటు చేసినటువంటి ఈ సహాయ కార్యక్రమానికి చేయూత నిచ్చిన అందరికీ కూడా పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొలుగొండ మండలం నాయకులు రేగుపల్ల శివ, నర్సీపట్నం రూరల్ అధ్యక్షుడు వూడి చక్రవర్తి, చెల్లూరి గుణశేఖర్, పవన్ మూర్తి, కె.సాయి, నాతవరం మండలం నాయకులు మల్లాడి శ్రీను, పాతాళ శివ, లింగంపేట ప్రసాద్, రాజాన లోవకుమార్, వెంకటరమణ, గండం దొరబాబు, కొంగసింగి, గ్రామ జనసేన యూత్ పాల్గొన్నారు.

## జిల్లాలు దాటి సరిహద్దులను దాటవేస్తూ

# నేను సైతం ఛారిటబుల్ పౌండేషన్ కార్యక్రమాలు



కొయ్యూరు : విశాఖ ఏజెన్సీ ప్రాంతంమే కాకుండా జిల్లాలు దాటి సరిహద్దులను దాటవేస్తూ నేను సైతం చారిటబుల్ పౌండేషన్ వ్యవస్థాపకులు శివ ప్రసాద్ దివ్యాంగులకు బాసటగా నిలుస్తున్నారు. మంగళవారం ఈస్ట్ గోదావరి జిల్లా రాజవొమ్మంగిలో నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా సుమారు 15 ట్రై సైకిళ్లు, చేతి కర్రలు 10, వినికిడి మిషన్లు 20 మంది అర్హులైన వారికి రంప చోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశాఖ మన్యంలో ఇప్పటి వరకు సుమారు 560 ట్రై సైకిల్స్, వీల్ చైర్స్ 360, చెవిటి మిషన్, చేతి కర్రలు దివ్యాంగులకు అందించడం జరిగిం దన్నారు. ఇంకా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో ఉన్న అర్హులైన దివ్యాంగులు ఉంటే, నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ సభ్యులను లేదా మమ్మలి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరకు ఎంపి గొడ్డేటి మాధవి, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు, మాజీ డిసిసిబి చైర్మన్ అనంత ఉదయ భాస్కర్, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భావి తరాలకు ఆదర్శం సీఎం జగన్మోహన్ రెడ్డి



ములగాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్రంలో గల అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తూ భావితరలాకు ఆదర్శంగా నిలుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని జిల్లా వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు కలిదిండి బద్రీనాథ్, 61వ వార్డు దివంగత కార్పొరేటర్ దాడి సూర్యకుమారి కుమార్తె కొణతాల సుధలు అన్నారు. వైఎస్సార్ ఆసరా వారోత్సవాల సందర్భంగా 61వ వార్డు పరిధి మల్కాపురం మరిడిమాంబ కళ్యాణమండపంలో మంగళవారం యూసీడీ సీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో పొదుపు సంఘాల మహిళలు నిర్వహించిన అభినందన సభలో వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మహిళలపై అనేక లైంగిక దాడులు జరిగాయని దానిని దృష్టిలో పెట్టుకొని జగనన్న దిశ చట్టం తీసుకొని వచ్చి మహిళలకు రక్షణ వలయాన్ని కల్పించారన్నారు. మహిళాభివృద్ధికి వైకాపా ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యతను కల్పిస్తుందన్నారు. పేదవాడికి అందని ద్రాక్షలా ఉన్న కార్పొరేట్ విద్య ప్రతీ పేదవానికి ఉచితంగా అందజేసే దృఢ సంకల్పంతో విద్యాదీవెన పథకంతో పాటు వారికి వసతి, భోజనాలకు ఒక్కొక్కరికి సంవత్సరానికి వసతిదీవెన పథకం ద్వారా 20వేల రూపాయిలను అందించడం ద్వారా ప్రతీ పేద విద్యార్థి కళ్ళల్లో వెలుగులు నింపిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఇంకా అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజాభివృద్ధికి నిత్యం పాటుపడుతూ అలుపెరగని బాటసారిలా రాష్ట్రంలో ఉన్న ప్రతీవ్యక్తికి జవాబీదారునిగా పరిపాలన సాగిస్తూ ప్రపంచ దేశాల నాయకులకు ఆదర్శంగా నిలుస్తున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డికి మరొక్కసారి ధన్యవాదములు తెలియజేస్తున్నా మన్నారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ పీవీ సురేష్, 62వ వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, పారిశ్రామిక ప్రాంతం వైకాపా కన్వీనర్ దాడి (డిపో) సత్యనారాయణ, ఇతర నాయకులు కన్నబాబు, వాసు, పూండి మల్లేశ్వరరావు, నూకిరెడ్డి, ఇసుకరెడ్డి, చట్టి నూకరాజు, 62వ వార్డు సీవో మేడిశెట్టి కొండమ్మ, ఢాన్ ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కెఆర్ఎం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో

## ఘనంగా అక్షరాభ్యాసాలు



విశాఖపట్నం : అర్బన్-2 ప్రాజెక్టు మద్దిలపాలెం సెక్టార్‌లో గల కెఆర్ఎం కాలనీ-1 అంగన్‌వాడీ కేంద్రంలో సరస్వతీదేవి పుట్టిన నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరా భ్యాసాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆధ్వర్యం వహించిన కార్యకర్త ఆర్.సుబ్బలక్ష్మి మాట్లాడుతూ మంగళవారం అక్షరాభ్యాసాలు చేయించుకున్న పిల్ల లకు ఆ సరస్వతీదేవి కటాక్షం లభిస్తుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి, అనూష, వరలక్ష్మి, సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 38వవార్డులో రెండవ విడత ఆసరా కార్యక్రమం



విశాఖపట్నం : జివియంసి 38వార్డ్ లో వార్డు పరిధిలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ వద్ద వైస్సార్ 2వ విడత ఆసరా సమావేశం నిర్వహించారు. కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి ముఖ్య అతిధిగా హాజరై ఆసరా ద్వారా పొదుపు సంఘాల్లో మహిళలకు వారి వారి ఖాతాలలో డబ్బులు జమ చేయటం జరుగుతుందని తెలియజేసారు.వైస్సార్ ఆసరా 2వ విడత పొదుపు సంఘాల మహిళలకు బాసటగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 38వార్డ్ తెలుగుదేశం అధ్యక్షుడు గోడి నరసింహాచారి, వైసీపీ వార్డు ప్రెసిడెంట్ సకలబత్తుల సన్యాసిరావు, టీఎల్ఎఫ్ ప్రెసిడెంట్ బెహరా వెంకట రత్నం,జీవీఎంసీ జోనల్ కమిషనర్ రమణ,ఏపీడీ గంగాధర్, సీ ఓ రత్నం,ఆర్ పీ లు పొదుపు సంఘాల మహిళలు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ ఉపాధి కోల్పోయిన వారిని ఆదుకోండి

## అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ



ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం


గొలుగొండ : రాష్ట్రంలో పలు శాఖల్లో పనిచేస్తూ ఉద్యోగ ఉపాధి కోల్పోయిన వారిని ఆదుకోవాలని అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు జి.రాధాకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఎంపిడిఒకు వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా రాధా కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2లక్షల 50వేలు ఉద్యోగాలు భర్తీ చేయకపోగా కేవలం 10 వేలు ఉద్యోగాలతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగు లును మోసం చేశారన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల జాలి, దయ ఉంటే ప్రభుత్వ శాఖలలో పనిచేస్తూ ఉపాధి కోల్పోయిన నిరుద్యోగులు రోడ్డున పడి ఉన్నారని, వారందరికి ఉపాధి కల్పించాలన్నారు. గత ఎన్నికల ముందు పాదయాత్రలో ప్రస్తుత ముఖ్యమంత్రి ఉద్యోగులను తొలగించిన వారందర్నీ ఆదుకుంటానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ఆదుకోవాలని లేనిపక్షంలో విద్యార్థి యువజనులు రానున్న ఎన్నికల్లో గద్దె దింపడం తప్పదన్నారు. సాక్షరభారత్ సమన్వయకర్తల నాయకులు కె.అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 21 వేల సాక్షర భారత్ గ్రామ సమన్వయకర్తలు తొమ్మిది సంవత్సరాలు పనిచేసి నెలకు 2 వేలు గౌరవ వేతనం తీసుకుంటూ వయోజన విద్యా కేంద్రంతో పాటు ప్రభుత్వ అధికారులు చెప్పిన ప్రతి ఒక్క పని చేసుకుంటూ ఉన్న తరుణంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తొలగించి మూడు సంవత్సరాలు కావస్తుందని, ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రభుత్వం రాగానే మిమ్మల్నందర్నీ ఆదుకుంటానని ఉద్యోగ ఉపాధి అవకాశం కల్పిస్తామని పాదయాత్రలో మాట ఇవ్వడం జరిగిందని, కానీ నేటికి కూడా సాక్షరభారత్ కోఆర్డినేటర్లు ఆదుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా గ్రామస్థాయిలో గాని మండల స్థాయిలో గాని ఎటువంటి ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు వచ్చినా మమ్మల్ని గుర్తించాలని సాక్షరభారత్ సమన్వయకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇ.నూకరాజు, టి. వీరబాబు, డి.రాజబాబు, జె.రమణ, అర్. త్రిమూర్తులమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గతి శక్తి - జాతీయ బృహత్ ప్రణాళిక

## - నేడు ప్రారంభించనున్న ప్రధాని నరేంద్ర మోడి

విశాఖపట్నం : భారత 75 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఒక బృహత్ ప్రణాలికను ప్రకటించారు. ప్రధాన మంత్రి గతి శక్తి బృహత్తరప్రణాలిక కోసం సుమారు 100 లక్షల కోట్ల బడ్జెట్ ను కేటాయించారు. ఇందులో భాగంగా సంపూర్ణ మౌలిక వసతుల కల్పన పై దృష్టి సారించనున్నారు.

అక్టోబర్ 13 2021 న ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును ప్రారంభించనున్నారు. గతి శక్తిలో భాగంగా 2024-25 నాటికి దేశంలో 2 లక్షల కిలోమీటర్ల జాతీయ రహదారుల కల్పన, రైల్వే ల ద్వారా 1600 మిలియన్ టన్నుల సరుకు రవాణా వసతులు, 35,000 కిలోమీటర్ల మేర గ్యాస్ పైప్ లైన్ డబ్లింగ్ , 220 ఎయిర్ పోర్టులు, ఎయిర్ స్ట్రిప్ లు మరియు ఎయిరో డ్రోమ్స్ కల్పన, పరిశ్రమల కోసం 25000 ఎకరాల ప్రాంతం, అందులో 11 పరిశ్రమల కారిడార్ ల అభివృద్ధి, రక్షణ ఉత్పత్తులపై 1.7 లక్షల కోట్ల టర్నోవర్, 109 ఫార్మా క్లస్టర్లు, 38 ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్ల ఏర్పాటు వంటి కార్యక్రమాలను చేపట్టనున్నారు. బృహత్తరప్రణాలికలో భాగంగా నౌకాయాన పరిశ్రమ 2024-25 నాటికి 1,759 ఎంఎంటిపిఏ సరుకు పోర్టుల ద్వారా రవాణాకు ఏర్పాట్లు. 2020 నాటికి ఇది 1282 ఎంఎంటిపిఏ గా ఉంది. జాతీయ జలరవాణా ద్వారా సరుకు రవాణాను 95 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచాలనేది ప్రాజెక్టు ఉద్దేశ్యం. 2020 నాటికి ఇది 74 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉంది. గంగా నది ద్వారా సరుకు రవాణాను 9 మిలియన్ మెట్రిక్ టన్నుల నుంచి ఏకంగా 29 మిలియన్ మెట్రిక్ టన్నులకు పెంచే అలోచన. కేంద్ర ప్రాణాలికలకు అనుగుణంగా విశాఖపట్నం పోర్టు ట్రస్టు సైతం తన పరిధిలోని పలు ప్రాజెక్టులను, మౌలిక వసతుల కల్పనను మరింతమెరుగు పరిచేందుకు పలు చర్యలు తీసుకునేందుకు ప్రాణాలికలు రూపొందించింది. ఇందులో భాగంగా విశాఖ పట్నం పోర్టు చేపుడుతున్న పలు ప్రాజెక్టుల వివరాలు...



విశాఖపట్నం పోర్టు ట్రస్టు నుంచి సరుకును రవాణా చేసే వాహనాలు నగరంలోని కాన్వెంట్ కూడలి నుంచి వెళుతుంటాయి. ఆరు మార్గాలు కలిసే కాన్వెంట్ జంక్షన్ కూడిలి నిత్యం వాహనాల రద్దీతో ఉంటుంది. ఇదే సమయంలో పోర్టు నుంచి వచ్చే వాహనాలు కూడా ఈ జంక్షన్ నుంచి వెళ్లాల్సి రావడంతో ట్రాఫిక్ పరంగా పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించేందుకు పోర్టు హెచ్ 7 ప్రాంతం నుంచి కాన్వెంట్ కూడలి వరకూ గ్రేడ్ సపరేటర్( పై వంతెన) ను నిర్ంించింది. దీని వల్ల పోర్టు నుంచి వచ్చే సరుకు రవాణా వాహనాలు నగరం నుంచి వచ్చే వాహనాలు వేరువేరు మార్గాలను వినియోగించుకునేలా ఏర్పాటు చేశారు. దీని ద్వారా సరుకు రావణా మరింత సులభతరమవుతుంది. ప్రస్తుతం ఉన్న కంటైనర్ టెర్మినల్ ను 633 కోట్ల రూపాయల వ్యయంతో విస్తరించే పనులను పోర్టు చేపట్టింది. రెండవ టెర్మినల్ మార్చ్ 2022 నుంచి అందుబాటులోకి రానుంది. ఈ టెర్మినల్ నిర్మాణం వల్ల ఈస్ట్ బ్రేక్ వాటర్స్ నుంచి కాన్వెంట్ జంక్షన్ కూడలి వరకూ వాహనాల రద్దీ పెరగనుంది. కంటైనర్ టెర్మినల్ నుంచి కార్గోను ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా తరలించేందుకు వీలుగా ప్రస్తుతం ఉన్న రెండులైన్ల రోడ్డును 4లైన్లుగా విస్తరించేందుకు ఏర్పాట్లు. 68 కోట్ల రూపాయలతో ఈస్ట్ బ్రేక్ వాటర్స్ నుంచి కాన్వెంట్ కూడలి వరకూ ఈ రోడ్డును విస్తరించనున్నారు. జాతీయ రహదారుల అభివద్ధిసంస్థ ఇందుకు సంబంధించిన వ్యవహారాలను పర్యవేక్షిస్తోంది. 2021 అక్టోబర్ చివరి నాటికి పనులను కాంట్రాక్టర్లకు అప్పగించే అవకాశం ఉంది. ఈ నాలుగు లైన్ల రహదారి కాన్వేంట్ కూడలి వద్ద ఉన్న గ్రేడ్ సెపరేటర్ కు అనుసంధానిస్తారు. అక్కడి నుంచి నేరుగా 16వ నంబర్ జాతీయ రహదారికి చేరుకోవచ్చు.

పోర్టు నుంచి రోడ్డు , రైలు మార్గం ద్వారా ఎటువంటి అంతరాయం లేకుండా సరుకును తరలించేందుకు స్టాక్ ఏరియాలను కలిపే విధంగా పోర్టు అంతర్గతంగా ఓ ఫ్లై ఓవర్ ను నిర్మించేందుకు ఏర్పాట్లు. దీనిని కాన్వెంట్ జంక్షన్ వద్ద ఉన్న గ్రేడ్ సెపరేటర్ కు అనుసంధానించడం ద్వారా సరుకును ఎటువంటి అవాంతరం లేకుండా జాతీయ రహదారి కి మళ్లించే అవకాశం కలుగుతుంది.

సీ హార్స్ జంక్షన్ నుంచి పోర్టు డాక్ ఏరియా వరకూ నిర్మించే ఈ ఫ్లై ఓవర్ నిర్మాణానికి పోర్టు సుమారు 246 కోట్ల రూపాయలను ఖర్చు చేయనుంది. జాతీయ రహదారి అభివృద్దిసంస్థ ఇందుకు సంబంధించిన సవివరమైన ప్రాజెక్టు రిపోర్టును తుది దశకు తీసుకువచ్చింది. నవంబర్ 2021 నాటికి ఈ వంతెన నిర్మాణపనులు ప్రారంభించే అవకాశం ఉంది.ప్రారంభించిన నాటినుంచి 30 నెలల లోపు పనులు పూర్తి చేయాల్సి ఉంది.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు నుంచి సరుకు రవాణా వాహనాలు నేరుగా జాతీయ రహదారికి చేరుకునేందుకు 12.47 కిలోమీటర్ల రోడ్డును నిర్మించింది. ఈ రోడ్డు నిర్మాణం వల్ల గాజువాక తో పాటు 16వ నంబర్ జాతీయ రహదారికి వెళ్లే వాహనాలు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు లేకుండా ప్రయాణించే వీలు కలిగింది. ఈ ప్రాజెక్టు ఫేజ్ 1 ను 2006లో పూర్తి చేయగా 2017లో దీనిని నాలుగు లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేశారు. ప్రస్తుతం ఈ రోడ్డును సుమారు 275కోట్ల అంచనా వ్యయంతో ఆరు లైన్ల రహదారిగా మార్చేందుకు జాతీయ రహదారుల నిర్మాణ సంస్థ సవివరమైన ప్రాజెక్టు రూపకల్పనలో ఉంది.

23 కిలోమీటర్ల మేర పోర్టు రైల్వే విద్యుదీకరణ పనులను మొదటి ఫేజ్ లో భాగంగా పోర్టు యాజమాన్యం పూర్తి చేసింది. రెండవ ఫేజ్ లో పోర్టు రైల్వే విద్యుదీకరణ పనులను మూడు ఫేజ్ లుగా విభజించారు. ఈ పనులను నవంబర్ 2021 నాటికి అప్పగించనున్నారు. ఈవిద్యుదీ కరణ పనుల ద్వారా రైలును నేరుగా సైడింగ్స్ పైకి తీసుకువచ్చే అవకాశం కలుగుతుంది. సరుగు రావణలో మరింత వేగవంతంగా పనులు చేసేందుకు అవకాశం కలుగుతుంది.

సాగర్ మాలా అభివృద్ధి కంపెనీ లిమిటెడ్ సహకారంతో సుమారు 210 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 20 ఎకరాల విస్తీర్ణంలో కవర్డ్ స్టోరేజ్ యార్డ్ లను నిర్మించేందుకు ప్రణాలికలు రూపొందించింది. ముందుగా 36.38 కోట్ల రూపాయల పనులకు సంబంధించి బిడ్లను అహ్వానించింది. బిడ్లను తెరిచి పనులను అక్టోబర్ 2021 చివరి నాటికి ప్రారంభిచేందుకు సన్నాహాలు.

కార్గో హ్యాండ్లింగ్ సమయంలో దుమ్ము , ధూళి ఎగరకుండా ఉండేందుకు ఈ కవర్డ్ స్టోరేజ్ యార్డ్ లను ఉద్దేశించారు. వీటి నిర్మాణం ద్వారా కాలుష్య నివాణ మండలి, జాతీయ హరిత ట్రిబ్యూనల్ రూపొందించిన కాలుష్య సూచీలను పాటించే వీలు కలుగుతుంది.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు పరిధిలో ఎగ్జిమ్ పార్క్ ప్రాంతంలో ట్రక్ పార్కింగ్ టెర్మినల్ ను సుమారు 20 ఎకరాల్లో 52.32 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో సుమారు 600 ట్రక్కులు నిలిపేందుకు వసతులు కల్పించనున్నారు. ఈ టెర్మినల్ నిర్మాణం వల్ల సరుకు రవాణా చేసే వాహనాలకు పార్కింగ్ సమస్యను తొలగించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణకు వీలు కలుగుతుంది. డిసెంబర్ 22 నాటికి ఈ నిర్మణ పనులు పూర్తి కానున్నాయి.

విశాఖపట్నంపోర్టు ట్రస్టు మరియు టాన్ జెడ్ కో లు 02-08.2019న పరస్పర అంగీకారాన్ని కుదుర్చుకున్నాయి.ఈ ఒప్పందం ప్రకారం టాన్ జెడ్ కోకు అవసరమైన బొగ్గును విశాఖపట్నం పోర్టు ట్రస్టు ఎండ్ టు ఎండ్ లాజిస్టిక్స్ లో భాగంగా అందజేయనుంది. రెండేళ్లలో 1.29ఎంఎంటి, 1.37 ఎంఎంటి సరుకును ఒప్పందలో భాగంగా సరఫరా చేసింది. ఈ అంగీకారాన్ని మరో ఏడాదిపొడిగిస్తూ టాన్ జెడ్ కో నిర్ణయించింది.

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అనుగుణంగానే ప్రతి సంక్షేమ పథకం నేరుగా మహిళల పేరునే అందించడం జరుగుతుంది

## పాడేరు శాసనసభ్యురాలు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి





పాడేరు : మంగళవారం మోదకొండమ్మ అమ్మవారి ఆలయంలో వైయస్సార్ ఆసరా రెండవ విడత చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం గడచిన రెండు సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత దేశం మొత్తం మీద జగన్ ప్రభుత్వానిదే అని అన్నారు. దసరా పండగ ముందుగా 11 మండలాల్లో ఇప్పటికే 14 కోట్ల రూపాయలు రెండవ విడత మంజూరు చేయడం జరిగిందని, జగనన్న ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలకే డ్వాక్రా మహిళల గ్రూపులకు ఏడు లక్షల రూపాయలు రుణమాఫీ పథకాన్ని అమలు చేసామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ రాష్ట్రంలో ఇంతవరకూ ప్రతి సంక్షేమ పథకాలను మహిళల పేరునే మంజూరు చేశామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా రెండవ విడత పాడేరు మండలంలోని 210 మహిళా సంఘాల గ్రూపు లకు 94లక్షల 67వేల చెక్కు లను మహిళలకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాడేరు జెడ్ పి టి సి సభ్యురాలు కిముడు గాయత్రీదేవి, చింతలవీధి ఎం పి టి సి అడ్డు విజయలక్ష్మీ , ఎం పి టి సి కాసులమ్మ ,పాడేరు మండలం మహిళా సంఘాల అధ్యక్షురాలు కనకాలమ్మ, మాజీ ఎంపీపీ శీదరి మంగన్నదొర,ఏపిడి వెలుగు మురళి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (వెలుగు )సత్యం నాయుడు, ఏరియా కోఆర్డినేటర్ (వెలుగు) సింహాచలం , సర్పంచ్ ఇరడాపల్లి , రాంబాబు, ఏపీఎం వెలుగు కళావతి, సుమారు వెయ్యి మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అందరూ వైయస్సార్ జగన్ అన్న చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## విశాఖ శారదా పీఠాన్ని సందర్శించిన విజయసాయిరెడ్డి



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి, స్వామీజీ ఆశీస్సుల కోసం శారదాపీఠాని కి వచ్చాను. పీఠంలోని దేవతామూర్తుల ఆశీస్సులతో, జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్న ... రాష్ట్రంలో ఏ సమస్య ఉన్నా అన్నీ సామరస్యంగా పరిష్కారం అవ్వాలని ప్రార్థించా ను రాష్ట్రానికి మంచి భవిష్యత్ ఉంటుంది. పంచ గ్రామాల భూ సమస్య అంశం త్వరలోనే కోర్టులో హియరింగ్ కి వస్తోంది.. ఈ ప్రభుత్వ హయాంలోనే అది పరిష్కారమవుతుంది అక్కడ నివసించే వాళ్లందరికీన్యాయం జరుగుతుంది..

## సరస్వతీ దేవిగా దుర్గమ్మ అలంకరణ


దేవరాపల్లి : దేవీ నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో దుర్గాదేవి నవరాత్రుల వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. తిమిరాం శివాలయంలో మంగళవారం సరస్వతి దేవిగా దుర్గమ్మను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు.

దేవీ నవరాత్రుల మహోత్సవాలు కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భక్తి ప్రపత్తులతో ఆలయ అర్చకులు పాకల కామేశ్వరరావు పూజలు జరుపుతున్నారు. మండలంలోని ములకలపల్లి, తిమిరాం మామిడి పల్లి గ్రామాల్లో దుర్గమ్మ మండపాల వద్ద కుంకుమ పూజలు జరిగాయి. అదేవిధంగా...

కలిగొట్ల పైడితల్లమ్మ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గమ్మ మండపం వద్ద భవానీ భక్తులు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం లో శరన్నవరాత్రి మహోత్సవములు-2021

విశాఖపట్నం : నగరంలో గల శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానంలో నవరాత్రి మహోత్స వములు సందర్భంగా నేటి ఉదయం శ్రీ అమ్మవారు విజయ లక్ష్మి అవతారంలో చదువుల తల్లి సరస్వతి గా దర్శనమిచ్చారు ఈ సందర్భంగా పుష్పయాగం నిర్వహిం చడం జరిగినది తదుపరి శ్రీ చక్ర నవావరణ అర్చన లక్ష్మీ హెూమం నిర్వహించుట జరిగినది నేటి అలంకరణ దాతలు శ్రీ ఆర్ .రమేష్ బాబు భాగ్యలక్ష్మి మరియుపి .లక్ష్మి,రేపు శ్రీ అమ్మవారు గజలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చెదరు.



**CHANGE OF NAME**

I, RAGHURAMAN RENGASWAMY (Old name) S/o. RENGASAMY NAGUSANAY R/O 44-37-13/2, SRINIVASA NAGAR, AKKAYYAPALEM, VIZAG changing my name from RAGHURAMAN RENGASWAMY (OLD Name) to RAGHURAMAN RANGASWAMY (New Name) S/O RENGASAMY NAGU-SANAY henceforth being called as RAGHURAMAN RANGASWAMY (New Name) for all purposes.

## మేలురకం చెరుకు విత్తనంతో అధిక లాభాలు పొందవచ్చు

## -సిడిఓ నాదముని

దేవరాపల్లి : చెరుకు దవ్వ మంచి మేలు రకం విత్తనం వాడినట్లయితే చెరకు లో అధిక లాభాలు పొందవచ్చని గోవాడ సుగర్ ఫ్యాక్టరీ సిడిఓ నాదముని అన్నారు. మంగళవారం మండలంలోని బోయిలకింతాడ గ్రామం వచ్చినాయన పలువురు రైతులు వేసిన చెరుకు పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ, మంచి దవ్వ రకాలు డి 46, 107, 218, 223గల మొదలగు దవ్వ రకం విత్తనాలను వాడినట్లయితే చెరకు లో అధిక లాభాలు పొందవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోయిలకింతాడ సర్పంచ్, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు బూరే బాబురావు, ఎఓ వి. కృష్ణమూర్తి, బి. మధు, వెంకటరమణ, నారాయణ రావు, ఆనం రామునాయుడు, రాము, వి. సత్యనారాయణ తదితర చెరుకు రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గన్నవరం మెట్ట వద్ద దెబ్బతిన్న రహదారి

నాతవరం : విశాఖ తూర్పు గోదావరి జిల్లాల సరిహద్దులో నాతవరం మండలం గన్నవరం మెట్ట వద్ద రహదారి దెబ్బతింది. తుని నర్సీపట్నం ఆర్అండ్బి రహదారిలో....

గన్నవరం మెట్ట వద్ద వర్షాలకు తరచూ ఎర్రగెడ్డ ఉద్ధఅతంగా ప్రవహి స్తుంటుంది. దీనివల్ల రహదారి మరమ్మత్తులకు గురి కావడంతో వాహన చోదకులు పలు అవస్థలు పడుతున్నారు. అలాగే ప్రయాణికులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటారు.

నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ రహదారిపై మరమ్మతులు చేపట్టాల్సిందిగా ప్రయాణికులు వాహన చోదకులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.


## ఎంపీ విజయసాయిరెడ్డి ని కలిసిన కె.కె రాజు



సీతమ్మధార : రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి ని సీతమ్మధార లో గల వారి నివాసంలో మంగళవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త మరియు రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవారి ప్రసాదం అందజేసారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవి , బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ సుధాకర్ పాల్గొన్నారు.


# గ్రంథాలయాలను కాలేజీలకు అనుసంధానం చేయాలి

## కొండా రమాదేవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎంపీ (రాజ్యసభ) విజయసాయిరెడ్డి










విశాఖపట్నం : ఈ డిజిటల్ యుగంలో గ్రంథాలయాలను కాలేజీలకు అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందని ఉత్తరాంధ్ర వైఎస్ఆర్ సిపి వ్యవహారాల ఇంచార్జ్ రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అన్నారు. విశాఖ నగరం వుడా చిల్డ్రన్స్ థియేటర్ లో జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్ పర్సన్ గా కొండ రమాదేవి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో విజయసాయిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రమాదేవి గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్టు చెప్పారు. కొండ రమాదేవి, రాజీవ్ గాంధీలకు మంచి రాజకీయ భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో గ్రంథాలయాలు ఇప్పుడున్న గ్రంథాలయాలు వేరని అన్నారు. ఈ డిజిటల్ యుగంలో ప్రతి పుస్తకం డిజిటల్ రూపంలో దొరుకుతుందన్నారు..చరిత్రలోని చాలా పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ప్రజలకు అందించాలని పెర్కొన్నారు. బయట దొరకని పుస్తకాలు గ్రంథాలయలలో దొరుకుతాయి. కావున గ్రంథాలయాలు కాలేజీలకు, విద్యాలయాలకు అనుసంధానం చెయ్యాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి అవంతి శ్రీనివాస్, ఎంపి ఎంవివి సత్యనారాయణ, విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, ఎమ్మెల్యేలు శీల్ప రవిచంద్ర రెడ్డి, అధీప్ రాజ్, నెడ్ క్యాప్ చైర్మన్ కేకే రాజు, విశాఖపట్నం కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకట్రావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చొక్కాకుల వెంకటరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు వరుదు కల్యాణి, పేడాడ రమణి కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతీ దేవి అవతారంలో రాజశ్యామల

### - మూలా నక్షత్రం సందర్భంగా వందలాదిగా అక్షరాభ్యాసాలు
### - విశాఖ శారదాపీఠంలో కొనసాగుతున్న శరన్నవరాత్రి వేడుకలు



విశాఖపట్నం : మూలా నక్షత్రం సందర్భంగా విశాఖ శ్రీ శారదాపీఠం ప్రాంగణం కళకళలాడింది. సరస్వతీ దేవి నామస్మరణతో మార్మోగింది. వందలాది మంది బాలబాలికలు పీఠంలో శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారి సన్నిధిలో అక్షరాభ్యాసాలు చేయించుకున్నారు. అలాగే అధిక సంఖ్యలో విద్యార్థులు సరస్వతీ పూజలో పాల్గొ న్నారు. దేవీ శరన్నవరాత్రి మహొత్సవాల్లో భాగంగా మంగళవారం రాజశ్యామల అమ్మవారు మహా సరస్వతి అవతారంలో దర్శనమిచ్చారు. వీణ, పుస్తకం చేతపట్టి భక్తులను అనుగ్రహించింది. అమ్మవారి అవతారాన్ని వీక్షించేందుకు వచ్చిన భక్తులతో పీఠం ప్రాంగణం కిక్కిరిసింది. మూలా నక్షత్రం రోజున అక్షరాభ్యాసాలు, సరస్వతీ పూజలను విశాఖ శ్రీ శారదాపీఠం ఏటా చేపడుతోంది. చదువులతల్లి జన్మ నక్షత్రం రోజున చేపట్టే ఈ పూజా కార్యక్రమాలకు విశేష స్పందన లభించింది. సకల విద్యలకూ అధిష్ఠాన దేవతగా సరస్వతీ దేవి ఆవిర్భవించిన కారణంగా మూలా నక్షత్రం రోజున ఈ పూజలు చేపట్టారు. జ్ఞానభిక్షను ప్రసాదించమంటూ పెద్దలు కూడా సరస్వతి పూజలో పాల్గొన్నారు. వీటితో పాటు అమ్మవారిని ఆరాధిస్తూ మహాసరస్వతి హవనం, లలితా హొమాలను కూడా పీఠం ఆగమ యాగశాలలో నిర్వహించారు. అంతకుముందు పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామి, స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామి సరస్వతీ దేవి అవతారానికి హారతులిచ్చి పూజలు చేశారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు ఆశీస్సులు అందించారు. దేవతామూర్తుల ఆలయాలను సందర్శించి గో పూజ నిర్వహించారు. రాజశ్యామల అమ్మవారి మూల విరాట్టుకు



పంచామృతాలతో విశేష అభిషేకం చేశారు. శరన్నవరాత్రి మహొత్సవాలలో భాగంగా విశాఖ శ్రీశారదాపీఠం చేపట్టిన శ్రీమత్ దేవీ భాగవత పారాయణ, శత చండీయాగం, వేద పారాయణ, నవావరణ అర్చన కొనసాగాయి.

## చెత్త తరలించే వాహనాలు వార్డులకు కేటాయింపు

### రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి




విశాఖపట్నం :- రాష్ట్ర ప్రభుత్వం మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కి కేటాయించిన చెత్తను తరలించే వాహనాలను జివిఎంసి పరిధిలోని వార్డులకు కేటాయింపు జరిగిందని రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అన్నారు. మంగళవారం బీచ్ రోడ్డులో డాక్టర్ వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస రావు, నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. సృజన తో కలసి చెత్తను తరలించే కొత్త వాహనాలకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి చేపట్టిన క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) పథకంలో భాగంగా 672 చెత్త తరలించే వాహనాలు నగరానికి కేటాయించారని తెలిపారు. అందులో భాగంగా మొదటి విడతగా జివిఎంసికి 292 వాహనాలు వచ్చాయని, మిగిలిన వాహనాలు త్వరలోనే వస్తాయని తెలిపారు. వీటిని అన్ని వార్డులకు కేటాయించడం జరిగిందని, నగరంలో ఎక్కడా చెత్త కనిపించకుండా చెత్తను ఎప్పటికప్పుడు డంపింగు యార్డుకు తరలించి విశాఖ నగరాన్ని స్వచ్ఛతా నగరంగా తీర్చిదిద్దుతామని, ఎప్పటికప్పుడు చెత్తను తరలించుతవలన ప్రజలను ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి శాసన సభ్యులు ఆదీప్ రాజ్, అనకాపల్లి శాసన సభ్యులు జి. అమర్ నాద్, వై.సి.పి. నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస యాదవ్, నెడ్ క్యాప్ చైర్మన్ కె. కె. రాజు, విఎంఆర్డిఎ చైర్మన్ అక్కరమాని విజయనిర్మల, డిప్యుటీ మేయర్లు జియ్యని శ్రీధర్, కె. సతీష్,కార్పొరేటర్లు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, జోనల్ కమిషనర్లు బి. రాము, శివ ప్రసాద్, బి.వి.రమణ, కార్యనిర్వాహక ఇంజినీరు చిరంజీవి, ఎంఎంహెచ్ లు డాక్టరు రమణ మూర్తి, డాక్టరు కిషోర్, తదితర రాజకీయ నాయకులు మరియు జివిఎంసి అధికారులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరాలి

### - వీఎంఆర్డీఏ చైర్పర్సన్ అక్కరమాని విజయ నిర్మల



అరిలోవ : తూర్పునియోజకవర్గం 12వ వార్డు సచివాలయాన్ని వి ఎం ఆర్ డి ఎ చైర్ పర్సన్ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్కరమానివిజయ నిర్మల సందర్శించారు ఈ సందర్భంగా సచివాలయం సిబ్బందిని వార్డ్ వాలంటీర్ లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో సచివాలయం సిబ్బంది వార్డు వాలంటీర్ల పాత్ర చాలా ముఖ్యం అని,ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో తలెత్తిన సమస్యల విషయమై ఆమె ప్రధానంగా చర్చించారు ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. ప్రవేశపెట్టిన నవరత్నాలు ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్లు, సచివా లయ సిబ్బంది కీలకపాత్ర పోషిస్తున్నారని వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ పని తీరును పరిశీలించె ప్రక్రియకు శ్రీకారం చుట్టారని దానిలో భాగంగా ముందస్తుగా వార్డు సచివాలయ వాలంటీర్ల పనితనాన్ని వారియొక్క సమస్యలను.

సచివాలయాల పని తీరును తెలుసుకునేందుకే వార్డు సచివాలయ పర్యటన జరుగుతుందని దానిలో భాగంగానే 12వ వార్డు సచివాలయన్ని సందర్శించడం జరిగింది అని ఆమె అన్నారు.

కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకుని వెళ్లారు. కార్యక్రమంలో వై ఎస్ ఆర్ సి పి వార్డ్ అధ్యక్షులుకన్నేటి సుబ్బారెడ్డి. అల్లంపల్లి రాజబాబు. సేవాదళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి. వైసిపి నాయకులు అర్జున్.మోహన్. రొంగలి శ్రీను. సచివాలయం సచివాలయం సిబ్బంది జివి ఎం సి సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com